


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 11-8-2025 పేజీలు: 18




## మూలపేట పోర్టులో పెట్టుబడులకు

# 'విశాఖ పోర్టు' సుముఖత

- తొలి దశలో రూ .900 కోట్లు పెట్టుబడి
- 2026 నాటికి పోర్టు పూర్తి యాత్రికరణకు సన్నాహాలు
- పోర్టు చైర్మన్ అంగముత్తు వెల్లడి

**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)**

సరుకు రవాణాను వేగవంతం చేయడంతో పాటు ఆంధ్రప్రదేశ్లో పోర్టు కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా మూలపేట పోర్టులో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ మ్యారీటైం బోర్డుకు తెలియజేసింది. ములాపేట గ్రీన్ఫీల్డ్ డీప్-డ్రాఫ్ట్ పోర్టులో తొలి దశలో రూ.2,949 కోట్లు వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నట్టు విశాఖపట్నం పోర్ట్ దాటి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుకు ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ సమర్పించింది. తొలి దశలో లో మూడు బెర్తుల యాంత్రీకరణకు రూ.900 కోట్లు, 5,073 ఎకరాల్లో ఎస్ఈజెడ్ అభివృద్ధికి 1,500 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి విశాఖ పోర్ట్ అథారిటీ ముందుకు వచ్చింది. 2026 నాటికి పోర్టును పోర్టును పూర్తిగా యాంత్రీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు చైర్మన్ అంగముత్తు తెలియజేశారు. 'పోర్టు కార్యకలాపాలను గణనీయంగా మెరుగుపరచడం, నౌకల టర్న్ఎరౌండ్ సమయాన్ని తగ్గించడం, పర్యావరణ హితమైన ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయడం తమ ప్రధాన లక్ష్యం' అని చైర్మన్ తెలియజేశారు తెలిపారు.రెండవ దశలో లో మరిన్ని బెర్తు, మెరుగైన నిల్వ సామర్థ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు వంటి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఇదిలా ఉండగా మూలపేట పోర్టు పరిసరాలలో 5,073 ఎకరాల ఉప్పు భూమిని 1,500 కోట్లతో ప్రత్యేక ఆర్థిక మండలిగా అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖకు ప్రతిపాదన (తరువాయి 2వ పేజీలో)

## సృష్టి నమ్రత పై సీబీఐ,ఈడీ

# విచారణకు సిద్ధం!




- కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీలు పై అరా
- తెలంగాణ పోలీసుల నుంచి వివరాలు సేకరణ
- ఆమె ఆర్థిక మూలాలపై క్షుణ్ణంగా అన్వేషణ
- బ్యాంకు అకౌంట్ల ద్వారా భారీగా లావాదేవీలు జరిగినట్లు గుర్తింపు
- పూర్తిస్థాయిలో విచారణ ప్రారంభించిన ఈడి
- డాక్టర్ నమ్రత అండ్ కో మెడకు బిగిస్తున్న ఉచ్చు
- నేడో రేపో విశాఖ కు సీబీఐ,ఈడి రాక..!

## వైసీపీ అభ్యర్థులకు ఓటు వేసిన కార్పొరేటర్లను

# వేధిస్తున్న 'కూటమి'

**విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు**



**విశాఖపట్నం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసిన కార్పొరేటర్లను కూటమి ప్రభుత్వం వేధిస్తోందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆరోపించారు ఆదివారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీక్రెట్ బ్యాలెట్లో ఓట్ వేసిన వారి వివరాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వ్యవహారాన్ని సంబంధిత అధికారులు సీరియస్గా తీసుకుని సంబంధిత అధికారులు పరిగణలోకి తీసుకొని ఓటమి నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి రాజ్యాంగం నడుస్తోందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నేతలు అడ్డగోలుగా వ్యవహరించారని కేకే రాజు ఆరోపించారు. బీసీ మహిళను విశాఖ మేయర్ గా వై.యస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం ఇచ్చారు. తమ కార్పొరేటర్లను భయభ్రాంతులకు గురిచేసి కూటమి ప్రభుత్వం (తరువాయి 2వ పేజీలో)



## పద్మనాభంలో నకిలీ వైద్యుల

# అరాచకం!

- గ్రామాల్లో వైద్యం పేరుతో నయా దందా
- ప్రజల ప్రాణాలు తీస్తున్న నకిలీ ఆర్ఎంపీ వైద్యులు..
- వీరి వైద్యంతో కిడ్నీ రోగులుగా మారుతున్న ప్రజలు
- చిన్నచిన్న వైద్యానికి భారీగా డబ్బులు వసూలు
- వచ్చీరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం
- నిద్రపోతున్నా వైద్య ఆరోగ్య శాఖ
- ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ మౌనం..!

**(పద్మనాభం, ఆగస్టు 10, మేజర్ న్యూస్)**

నగర శివారు ప్రాంతాల్లో నకిలీ వైద్యులు ఠారెత్తిస్తున్నారు.కొందరు ఎంబీబీఎస్ డిగ్రీలే కాదు..స్పెషలైజన్స్ డిగ్రీలు పెట్టుకొని దర్జాగా వైద్య సేవలు అందిస్తున్నారు. అరకొర జ్ఞానంతో సేవలు అందించే ఆర్ఎంపీలు, నకిలీ వైద్యుల ప్రభావం ఇప్పుడు నగరంపై కూడా పడుతోంది.నగరంలోని చిన్న చిన్న బస్తీలు, గల్లీలు,కాలనీలే అడ్డాలుగా క్లినిక్లు తెరిచి ఇలాంటి వారు వైద్య సేవలు అందిస్తున్నారు.తొలుత చిన్న చిన్న సమస్యలకు ప్రాథమిక వైద్యం అందించి రోగుల్లో నమ్మకం కల్పిస్తున్నారు.పది రకాల మందుల గురించి తెలుసుకొని లక్షణాలు బట్టి అవే రోగులకు అందిస్తుంటారు. యాంటిబయోటిక్స్, పెయిన్ క్లిల్లర్స్ లాంటి మందులతో తాత్కాలికంగా ఉపశమనం దొరుకుతుండటంతో చాలామంది వీటినే ఆశ్రయిస్తున్నారు.అంతేకాక తక్కువ ఫీజు కూడా ఒక కారణం అవుతుంది. తాజాగా ఇటువంటి వైద్యుల కారణంగా (తరువాయి 7వ పేజీలో)

## ఎండాడ వీఎంఆర్డీఏ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన గంటా



**విశాఖపట్నం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ఎండాడ జాతీయ రహదారి దగ్గర రూ. 9.49 కోట్లతో వి.ఎం.ఆర్.డి.ఎ. నిర్మించిన కన్వెన్షన్ సెంటర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఆదివారం ప్రారంభించారు. 500 మంది కెపాసిటితో నిర్మించిన ఈ సెంటర్ లో 100 టూ వీలర్, 15 కార్లకు సరిపడే పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించారు. కన్వెన్షన్ సెంటర్ కు వి.ఎం.ఆర్.డి.ఎ. రూ. 7.49 కోట్ల నిధులను సమకూర్చగా.. ఎంపీ లాడ్స్ నుంచి రూ. 2 కోట్లు కేటాయించారు. భీమిలి నియోజకవర్గంలో రూ. 11.86 కోట్లతో నిర్మించనున్న మూడు 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రూ. 5.86 కోట్లతో లేక్ వ్యూ లే అవుట్ నుంచి వాంబే కాలనీ మీదుగా నగరంపాలెం వరకు రోడ్డు నిర్మిస్తారు. నగరంపాలెం నుంచి జాతీయ రహదారిని కలుపుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్డును రూ. 3 కోట్లతో.. గ్రేహౌండ్స్ నుంచి కాపులుప్పాడ మీదుగా నగరంపాలెం వరకు ఉన్న రోడ్డును రూ. 3 కోట్లతో పూర్తి చేయనున్నారు. అధునాతన సదుపాయాలతో కన్వెన్షన్ సెంటర్ ను అందుబాటులో తీసుకురావడం పట్ల ఎమ్మెల్యే గంటా ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు చాలావరకూ ఒక కొలిక్కి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మెట్రో రీజియన్ పరిధిలో మౌలిక సౌకర్యాలను పటిష్టం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు మధుసూదనరావు, భవానీ శంకర్, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, సారిపల్లి శ్రీను, దాసరి శ్రీనివాస్, అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, గరే గుర్నాథ్, చెట్టిపల్లి గోపీ, మాన్యాల సోంబాబు, వాండ్రాసి అప్పలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





**విశాఖపట్నం, ఆగస్టు 3, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హార్టికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# సృష్టి నమ్రత పై సీబీఐ,ఈడీ విచారణకు సిద్ధం!

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ అక్రమ సరో గసి, ఐవీఎఫ్, శిశువుల అక్రమ రవాణా తదితర కేసుల్లో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత అండ్ కో మెడకు మరింత ఉచ్చు బిగిస్తుంది. ఒక పథకం ప్రకారం తమ వ్యవహారాలను నడిపి కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకోవడమే కాకుండా డాక్టర్ నమ్రత భారీ ఆస్తులను కూడగట్టింది. సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్థాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి ఈ కేసులో వేగంగా పరిణామాలు మారాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ స్వయంగా ఆమె ఆర్థిక లావాదేవీలపై కూపి లాగేందుకు రంగంలోకి దిగింది.రెండు తెలుగు రాష్ట్రాలలో డాక్టర్ నమ్రత తన సామ్రాజ్యాన్ని విస్తరించింది.కోట్ల రూపాయలను కొల్లగొట్టింది. భారీగా ఆస్తులను కూడగట్టింది.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వెస్ట్ బెంగాల్ అలాగే ఒరిస్సా లో కూడా తన కార్యకలాపాలను విస్తరించింది.ఒక్కొక్క శిశు కు సంబంధించి చేతులు మారే విషయంలో 30 లక్షల నుంచి 40 లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు హైదరాబాద్ పోలీసులు నిర్ధారించారు.ఈ కేసులో ఇప్పటివరకు పోలీసులు 30 మందిని అరెస్టు చేశారు. ఈ కేసులలో సుమారుగా 60 మంది శిశువులు చేతులు మారినట్టుగా పోలీసులు గుర్తించారు.కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఈ వ్యవహారంపై నేరుగా గా రంగంలోకి దిగింది.ఆమె వ్యవహారాలను,ఆర్థిక మూలాలను తెలుసుకునేందుకు పూర్తిస్థాయిలో ఈడి రంగంలోకి దిగింది.

### రంగంలోకి దిగిన కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడి..

ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలను ఆర్జించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ నమ్రత విషయంలో పూర్తిస్థాయిలో ఈ డి కూపి లాగుతుంది. బ్యాంక్ అకౌంట్ లను తెలుసుకోవడంతో పాటు ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను హైదరాబాద్ పోలీసులను ఈడి సంప్రదించి సేకరించినట్లు తెలుస్తుంది. ఈమెకు ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి, వాళ్ల బ్యాంకు అకౌంట్లను కూడా తెలుసుకునేందుకు ఈడీ ప్రయత్నిస్తుంది. అలాగే కొన్ని కేసులకు సంబంధించి ఎంత మేరకు డిజిటల్ రూపంలో క్యాష్ తీసుకుంటుంది. అలాగే నేరుగా నగదు ఈ మేరకు తీసుకుంటుంది. తదితరమైన లావాదేవీలపై ఈడి ఆరా తీస్తుంది. భారీ మొత్తంలో సేకరించిన నగదును ఆమె ఎక్కడ దాచింది, ఆమెకు బినామీ ఎకౌంట్లు ఎన్ని ఉన్నాయి.

ఆమెకు ఎంతమంది సహకరిస్తున్నారు. ఈ కేసులో ఉన్న మిగతా నిందితులకు ఎంత ఎంత వాటా వెళ్ళింది. వారు అకౌంట్స్ ఏంటి ఆ నిందితుల లావాదేవీలు ఏంటి.గత కొంతకాలంగా జరిపిన ఆర్థిక లావాదేవీలపై ఈడి కూపి లాగుతుంది. డాక్టర్ నమ్రత చుట్టూ మాత్రం ఉచ్చు బిగుస్తుంది. గతంలో ఏపీలో నమోదైన కేసులో ఆమె జైలుకు వెళ్లి బయటకు వచ్చేసింది. మళ్లీ అదే పనిగా అవే వ్యవహారాలను చక్కబెట్టింది. గతంలో ఈమెపై తెలంగాణలో కూడా కేసులు నమోదయ్యాయి. మళ్లీ తాజాగా నమోదైన కేసులలో భాగంగా ఆమెను అరెస్టు చేయడం జరిగింది. మళ్లీ బయటకు వచ్చి తన వ్యవహారాలను చక్కబెడుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

ఆమె జరుపుతున్న ఆర్థిక లావాదేవీలపై కేంద్ర ఆర్థిక దర్యాప్తు సంస్థ దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో ఆమెతో పాటు ఇందులో ఉన్న మిగతా నిందితులపై కూడా ఆరా తీస్తుంది.

దీనిని బట్టి చూస్తే డాక్టర్ నమ్రతతో పాటు ఇతర నిందితుల మెడకు ఉచ్చు బిగిసుకున్నట్లే అని తెలుస్తుంది.దీనికి తోడు నేడో రేపో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కి కేసు విచారణ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.!

### భారీగా ఆస్తులు కూడగట్టిన డాక్టర్ నమ్రత..

తాజాగా నమ్రతతోపాటు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించిన అధికారులు, 2019 నుండి 2025 మధ్య భారీగా వీరి ఖాతాలో నగదు క్రెడిట్ అయినట్లుగా గుర్తించారు. దాంతో వీరి బ్యాంక్ ఖాతాలను కూడా ఫ్రీజ్ చేసే అవకాశాలున్నాయి. ఇన్నాళ్లు రాజస్థాన్ దంపతులు మాత్రమే బయటకు రాగా, తాజాగా మరో ఐదుగురు బాధితులు తామూ సరోగసి పేరుతో నమ్రతా చేతిలో మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. సరోగసి పేరుతో నల్గొండకు చెందిన దంపతుల వద్ద నుండి 11 లక్షలు వసూలు చేయగా, ఓ ఎన్ ఆర్ ఐ వద్ద నుండి 19లక్షలు తీసుకున్నారు. హైదరాబాద్ లో ఓ జంట వద్ద నుంచి 16.5లక్షలు వసూలు చేశారు. మరో జంట వద్ద 12.5 లక్షలు వసూలు చేశారు. పిల్లలు లేని దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కు వస్తే చాలు , సరోగసి వద్దు, ఐవిఎఫ్ ముద్దంటూ మాయమాటలు చెప్పి, నమ్మించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు.

### అక్రమంగా యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహణ..

నమ్రత ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహణ లైసెన్స్ ను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ 2021లో పొడిగించలేదు. దీంతో తాను ఆ వృత్తి నిర్వహించట్లేదంటూ నమ్రత లేఖ కూడా ఇచ్చారు. సికింద్రాబాద్లోని గోపాలపురంలో నాలుగు అంతస్తుల భవనంతోపాటు మరో మూడు చోట్లా అక్రమంగా యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహిస్తున్నారు. అయితే తన పేరుతో కాకుండా డాక్టర్ సూరి శ్రీమతి పేరుతో ముద్రించిన లెటర్ హెడ్స్ తో కథ నడిపించారు. ఈ సూరి శ్రీమతి వయస్సు ప్రస్తుతం 94 ఏళు అని, ఆమెకు తెలియకుండానే నమ్రత ఈ పని చేసినట్టు గుర్తించిన గోపాలపురం పోలీసులు ఈ మేరకు వాంగ్మూలాలు నమోదు చేశారు. నమ్రతకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లతో సహా మొత్తం ఆరు రాష్ట్రాల్లో ఏజెంట్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. వీరి ద్వారానే మగ శిశువును గరిష్టంగా రూ.4.5 లక్షలు, ఆడ శిశువును గరిష్టంగా రూ.3.5 లక్షలకు ఖరీదు చేస్తోందని, వారిని సరోగసీ పేరుతో రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. ఈ ఏజెంట్ల కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## 'విశాఖ పోర్టు' సుముఖత

సమర్పించింది. భారీ ఇంజనీరింగ్, పెట్రోకెమికల్స్, ఆహార ప్రాసెసింగ్, పునరుత్పాదక శక్తి, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించే శక్తివంతమైన పారిశ్రామిక కేంద్రంగా ఈ ప్రత్యేక ఆర్థిక మండలిని రూపొందిస్తున్నట్టు చైర్మన్ అంగముత్తు వివరించారు. ఇది నేరుగా ములాపేట పోర్టుతో అనుసంధానమై, కార్గో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది అని అంగముత్తు వెల్లడించారు. వచ్చే చివరి నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఇందులో 30,000 నుంచి 50,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తుందని చెప్పారు. సాగర్‌మాల, ప్రధానమంత్రి గతి శక్తి కార్యక్రమాలతో సమన్వయం చేస్తూ మల్టీమోడల్ కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల ఏకీకరణలో ములాపేట ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తోంది. విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో ములాపేట పోర్టును 200 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ హైవే ద్వారా అనుసంధానం చేయడం కూడా అవకాశం లభించిందని చెప్పారు.ఇదిలా ఉండగా 2026 నాటికి విశాఖపట్నం ఓడరేవును పూర్తిగా యాంత్రీకరించేందుకు విశాఖపట్నం కృషి చేస్తోందని అంగముత్తు తెలిపారు. పూర్తి యాంత్రీకరణ తర్వాత, పోర్టు దుమ్ము, కాలుష్యరహితంగా, శుభ్రమైన కార్గో హ్యాండ్లింగ్‌ను అందిస్తుంది' అని స్పష్టం చేశారు. పోర్ట్– ఎస్సీఈ జెడ్ పర్యావరణ వ్యవస్థ విజయవంతమైతే, ఆంధ్రప్రదేశ్ భారతదేశ సముద్ర, పారిశ్రామిక రంగాల్లో కీలక కేంద్రంగా ఎదగనుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## వేధిస్తున్న 'కూటమి'

మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుందని అన్నారు. పార్టీ మారిన కార్పొరేటర్లపై అనర్హత వేటు వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. 32మంది బలం మాకు ఉంటే స్టాండింగ్ కమిటీ ఎన్నికలో 50 ఓట్లతో విజయం సాధించాం.18 మందికిపైగా కూటమి కార్పొరేటర్లు మాకు ఓటేశారు.దీన్ని బట్టి కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎంతవరకు ఉందో అర్థమవుతోంది అన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలో ఓటమి నాయకులు క్యాంపు రాజకీయం చేశారంటే వారి కార్పొరేటర్ల మీద వారికే నమ్మకం లేదని అర్థమవుతోంది కేకే రాజు ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ పాల్గొన్నారు.




## కొండకర్ల ఆవ వద్ద కాపు యూత్ సమావేశం

### సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన కర్రి వెంకటరమణ



**అచ్చుతాపురం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ శ్రీశ్రీశ్రీ పెద్దింటమ్మ అమ్మవారి ఆలయం వద్ద జరిగిన అనకాపల్లి జిల్లా వంగవీటి మోహన్ రంగా కాపు యూత్ సంక్షేమ సంఘం సమావేశంలో కాపు సీనియర్ నాయకులు రావి దేముళ్ళుని అనకాపల్లి జిల్లా వంగవీటి మోహన్రంగా కాపు యూత్ సంక్షేమ సంఘం కన్వీనర్ గా సమావేశానికి హాజరైన కాపు యూత్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాపు సంక్షేమమే ధ్యేయం అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నిజాయితీగా పని చేయాలని కోరారు. అలాగే సంఘం బలోపేతంలో భాగంగా ప్రతి గ్రామం నుండి కాపు సంక్షేమానికి కృషి చేసే వారందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని వారిని వివిధ కమిటీల్లోకి తీసుకుంటామని తద్వారా జాతి సంక్షేమానికి అభివృద్ధికి ఈ కమిటీలు ఉపయోగపడతాయని తెలిపారు. కాపు కుటుంబ సభ్యులు అభివృద్ధి చెందుటకు తన వద్ద ప్రత్యేకమైన ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని ఆ ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళితే అందరూ అభివృద్ధి చెందుతారని తెలిపారు. అనకాపల్లి జిల్లా వంగవీటి మోహన్ రంగా కాపు యూత్ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన రావి దేముళ్ళు గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలకు చెప్పిన అనకాపల్లి జిల్లా కాపు యూత్ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు అలాగే నాకు అప్పచెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ జాతీయ అభివృద్ధి చెందుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో హరీష్ , ఫీలా శ్రీను, గంజి రామకృష్ణ, వెంకటేష్ ,నగేష్, నరేష్ ,శ్రీను, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాలకు పాలకవర్గాలు నియామకం



**రావికమతం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మండలంలో నాలుగు ప్రాథమిక సహకార సంఘాలకు పాలకవర్గాలను నామినేట్ చేస్తూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకర్రావు తెలిపారు. రావికమతం సహకార సంఘానికి ఉప్పునూరి నాగేశ్వరరావు చైర్మన్ గాను, జి. ఎర్రి నాయుడు, ఎస్. శివశంకర్ లను మెంబర్ల గాను నామినేట్ చేశారు. అలాగే చినపాచిల సహకార సంఘానికి కోన పరదేశి నాయుడు చైర్మన్ గా బి నారాయణమూర్తి, జి. సత్య రావు లను మెంబర్లుగా నియమించారు.. మేడివాడ సహకార సంఘానికి బిజెపి మండల అధ్యక్షుడు గూటాల చిన్న ను చైర్మన్ గాను, ఎన్ వెంకట్రావు, వి రామ వెంకట ప్రసాద్ లను నెంబర్లు గాను నియమించారు. కొత్తకోట ప్రాథమిక సహకార సంఘానికి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజును చైర్మన్ గా బి గణేష్ జి ఎరుకునాయుడు లను నెంబర్లుగా నామినేట్ చేశారు. ఇదిలా ఉండగా కొత్తకోట పి ఎస్ ఎస్ చైర్మన్ గా నియమించిన పి వి ఎస్ ఎన్ రాజు ఈ పదవి చేపట్టడానికి విముఖత వ్యక్తం చేశారు. అలాగే మేడివాడ ప్రాథమిక సహకార సంఘానికి మెంబర్ గా నియమించిన వి. రామ వెంకటప్రసాద్ కూడ మెంబర్ గా వ్యవహరించడానికి విముఖత వ్యక్తం చేశారు.

## స్పీకర్ అయ్యన్నకు రాఖీ కట్టిన హోం మంత్రి



**నర్సీపట్నం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఆదివారం ఉదయం ఆయన నివాసంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మర్యాదపూర్వకంగా కలిశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో మంత్రి అనిత స్పీకర్ అయ్యన్నకు రాఖీ కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేస్తూ ఆశీస్సులు తీసుకున్నారు .

ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, కోడలు దివ్య శ్రీ రాజేష్ తో కలిసి మంత్రి అనిత కు ఏటికొప్పాక బొమ్మలను స్మారకంగా బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## మరిడిమాంబ ఘటాల ఊరేగింపు ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన కోట్ని వీధి లో వెలిసిన మరిడి మాంబ అమ్మవారి ఈనెల 14 పండగ మహోత్సవాలను భాగంగా ఆదివారం ఘటాలు ఊరేగింపును ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయ చుట్టుపక్కల అన్ని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో .ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోట్ని పూర్ణచంద్రరావు హరినాథ్ (సిల్క్ ), 84 వార్డ్ టిడిపి ఇన్చార్జ్ తలారి లక్ష్మీప్రసాద్,కోట్నిరామకృష్ణ ధర్మకర్తలు ఇలాపు శ్రీనివాసరావు, నగిరెడ్డి మధు, మారిశెట్టి సాయి, గొర్లి రవణమ్మ, ఇల్లపు జయశంకర్ , కోట్నిఅయ్యన్న దొర, కోట్ని రాంబాబు. కోరుకొండ అప్పలసూరి, కోట్నిసూరిబాబు, డొంక దొరికినాయుడు, సాయి, హరి, కొణతాల కృష్ణ, కోట్ని వీధిపంచాయతీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ గేట్లు తెరచి నీరు విడుదల చేసిన రాజేష్ బాబు



**నర్సీపట్నం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** రావణాపల్లి రిజర్వాయరు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని టీడీపీ నాయకులు చింతకాయల రాజేష్, తెలిపారు. గొలుగొండ మండలం రావణాపల్లి ఆయకట్టు గేట్లు తెరచి, సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి నీటిని చింతకాయల రాజేష్, అయకట్టు చైర్మన్ రాజేశ్వరావు విడుదల చేశారు.

చింతకాయల రాజేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో రిజర్వాయరును పట్టించుకోలేదని, కోట్ల రూపాయల వ్యయంతో మరమ్మతులు చేపట్టామని తెలిపారు. కాలువలపై ఉన్న గేట్లు, కల్వర్టులను రిపేర్ చేయించేందుకు రూ.1.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మరో కోటి రూపాయల వ్యయంతో ఇతర పనులు చేపట్టేందుకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు నిర్ణయించారని అన్నారు. కాలువల మరమ్మతులకు అదనంగా రూ.10 లక్షలు మంజూరయ్యాయని వివరించారు. అయకట్టు చైర్మన్ రాజేశ్వరావు మాట్లాడుతూ రిజర్వాయరు ఆధారంగా 2,666 ఎకరాలకు నీరు అందించాల్సి ఉంటుందని, రూ.3.50 లక్షల వ్యయంతో కొత్త గేట్ల పనులు పూర్తి చేశామని చెప్పారు. మంజూరైన నిధులతో మిగిలిన పనులు చేపట్టి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. డీఈఈ బాల సూర్యం పేర్కొంటూ నర్సీపట్నం మండల పరిసర రైతులకు రావణాపల్లి రిజర్వాయరులోని నీరే ప్రధాన ఆధారమని అన్నారు. గతంలో స్లూయిజ్ నుంచి నీరు వృథాగా పోతుండేదని, దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించి మరమ్మతులకు నిధులు మంజూరు చేయించారని వివరించారు.

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతున్న

## ఆటో కార్మికులను ఆదుకోవాలి - సిఐటియు




**అచ్చుతాపురం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న సందర్భంగా, ఆటో కార్మికులు ఎదుర్కొనే నష్టాలను పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో కొండకర్ల, అచ్చుతాపురం ప్రాంతాల ఆటో కార్మికుల సమావేశాలు జరిగాయి. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. రాము, మండల కన్వీనర్ కే. సోమినాయుడు మాట్లాడుతూ, ఉన్నత చదువులు పూర్తి చేసి స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ప్రతి లైసెన్స్ పొందిన ఆటో కార్మికుడికి "వాహన మిత్ర" పథకం ద్వారా సంవత్సరానికి ?25,000 భృతి ఇవ్వాలని, ఆటోలకు సంబంధించిన ఇన్సూరెన్స్, ఫైన్‌లు రద్దు చేయాలని, ఉబర్, వాలా వంటి సర్వీసులను ప్రభుత్వమే నిర్వహించాలని, డీజిల్-గ్యాస్ ధరలు తగ్గించాలని, ఆటో కొనుగోలుకు ?5 లక్షల వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండకర్ల ఆటో స్టాండ్ నాయకులు ఈశ్వరరావు, సంతోష్, అనకాపల్లి చిరునీడ స్టాండ్ నాయకుడు రాము, అచ్చుతాపురం చోడమాంబిక యూనియన్ నాయకులు దమ్ము చండీ, రాజు, కర్రీ నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి బొత్స ఏం చేశారు?

### మీడియా సమావేశంలో మంత్రి కొండపల్లి మండిపాటు




**విజయనగరం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** 25 సంవత్సరాలు తన రాజకీయ జీవితంలో మాజీ మంత్రి, శాసన మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తన కుటుంబం లో నాయకులను తయారు చేసుకున్నారని, ఎన్నికలకు ఒక నియోజకవర్గంలో కుటుంబ సభ్యులను పెట్టారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏమీ చేయలేదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాదికాలంగా అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మంత్రి మాట్లాడారు. మండలి లో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తాజాగా మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలను ఖండించారు. కూటమి పాలనపై బొత్స హేళన చేస్తూ మాట్లాడుతున్నారని, గుర్తు చేస్తూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నాయకులు ఎప్పుడైనా ప్రెస్ మీట్ పెట్టనిచ్చారా అని ప్రశ్నించారు. విజయసాయి రెడ్డి ఉత్తరాంధ్రను తన గుప్పెట్లో పెట్టుకొని అన్ని చూసుకున్నారని గుర్తు చేశారు. అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావుపై బొత్స అపవాదు వేసి విచారణ చేయాలని కోరారని, ఇందుకు స్పీకర్ స్పందించి విచారణ చేయాలని గవర్నర్ ను కోరిన విషయం తెలియజేస్తూ గతంలో బొత్సపై ఎన్నో ఆరోపణలు వచ్చా యని, వాటిపై ఎప్పుడైనా విచారణ కోరారా అని ప్రశ్నించారు. మేము అడగడం వల్లే పథకాలు అమలు జరుగుతున్నా యని అనడం విడ్డూరంగా ఉందన్నారు. మీరు చెప్పారని మేం పథకాలు అమలు చేయలేదని, మేము మాట ఇచ్చాం కావునే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ గతంలో అధికార దుర్వినియోగం చేసింది కాబట్టి ఇప్పుడు పులివెందుల విషయం లో అపోహ పడుతుందని విమర్శించారు. తిరుపతిలో పక్క ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఓట్లు వేయించింది వైఎస్ఆర్సిపి కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. సుఖీభవ పథకం కింద కేంద్రం ప్రభుత్వ వాటా రూ. 2వేలుతో కలిపి రూ. 7వేలు రైతులు ఖాతాల్లో జమ చేసామని, కౌలు రైతులు, ఇనాం రైతులు, అటవీ భూముల సాగులు చేస్తున్న రైతులకు కూడా పథకం వర్తింపజేశామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేసే అవకాశం కలుగుతుందని, 70శాతం బస్సుల్లో రవాణా చేసి వీలు ఉందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకం కింద పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కూడా అమలు చేశామన్నారు. రాష్ట్రానికి కొత్తగా పెట్టుబడులు తీసుకొచ్చామని, వెనక్కి వెళ్లిన పెట్టుబడులు రప్పించామని తెలిపారు. 15 పారిశ్రామిక పాలసీలు తయారు చేశామని తెలిపారు. విభజన తర్వాత నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ కు మంచి పాలన అందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలకు మేలు చేస్తామని వివరించారు. గతంలో పరదాలు చాటున సీఎం ప్రాధకాల అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ప్రజల మధ్య ఉంటూ వారితో మాట్లాడి పథకాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పి4 పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు సాఫ్ట్వేర్ ను తీసుకొస్తే 30ఏళ్ల క్రితం కాలం చేశారని, ఇప్పుడు దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం హైదరాబాదుకు దానివల్లే వస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు అమరావతి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో విజయనగరం ఎంపీ కళిశెట్టి అప్పలనాయుడు, టిడిపి నాయకులు కర్రోతు సత్యం, కే భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# పిఎసియస్‌లే పల్లెలకు పట్టుకొమ్మలు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామమల్లిక్ నాయుడు



**మెరకముడిదాం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. రైతన్నలు సర్వతో ముఖాభివృద్ధికి పిఎసియస్ లే పట్టుకొమ్మలని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కుదేలైన వ్యవసాయరంగానికి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఆదివారం మండలంలోని ఎం. రావివలస పంచాయతీ కి చెందిన, సాతంవలస పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా నియమితులైన పిన్నింటి. అప్పలనాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి యువనేత రామ్ మల్లిక్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, జగన్ జమానాలో విధ్వంసానికి గురై చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను తనకున్న అపార అనుభవంతో గాడిన పెడుతూనే, ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా అమలుచేస్తూ ప్రజల మనసులో ఆత్మబంధువుగా స్థానం పొందుతున్నారని ఆయన చెప్పారు. సాతంవలస పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా నడచుకొని వారి అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలని రామమల్లిక్ నాయుడు హితవు పలికారు. స్థానిక శాసనసభ్యులు కిమిడి కళావెంకట్రావు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న ఎనలేని కృషిలో అందరం భాగస్వాములుకావాలని యువనేత పిలుపునిచ్చారు. సీజన్ తో సంబంధం లేకుండా త్రిసభ్య కమిటీ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి వ్యవసాయ అవసరాలను గుర్తించి ఎల్లప్పుడూ వారికి చేదోడువాదోడుగా నిలవాలని రామమల్లిక్ నాయుడు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని వివరించాలని అన్నారు. రైతాంగానికి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య త్రిసభ్య కమిటీ వారధిగా నిలవాలని యువనేత అన్నారు. అంతకుముందు రామమల్లిక్ నాయుడును త్రిసభ్య కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, స్థానికులు ఘనంగా స్వాగతించారు. కార్యక్రమం అనంతరం ఆయనకు జ్ఞాపికను బహూకరించారు. వారికి రామమల్లిక్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక గ్రంథాలయం దగ్గర ఆటల పోటీలు



**తెర్లాం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ఈనెల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో పాఠకులకు విద్యార్థులకు పిల్లలు కు ఆదివారం క్రీడా ఆటల పోటీలు ఏర్పాటు చేశారు . గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆటల పోటీలు జరిగాయి. ఈ పోటీలలో వాలీబాల్ బాల్ బ్యాట్మెంటన్ కోకో చదరంగం పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక గ్రంథాలలో ఈ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున పతాకావిష్కరణ అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

## దళిత యువకుడుపై భూమన అనుచరుల దాడి హేయమైన చర్య



**నెల్లిమర్ల, ఆగస్టు 9, మేజర్ న్యూస్:** తిరుపతిలో దళిత యువకుడు పవన్ పై భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో కౌన్సిలర్ కింతాడ కళావతితో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ తిరుపతి సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్ రెడ్డి, అతని స్నేహితులు దళిత యువకుడు పవన్ ని చిత్ర హింసలు పెట్టారని చెప్పారు. పవన్ కుమార్ తీసుకున్న నగదు ఇవ్వలేదని కారణంగా కిడ్నాప్ చేసి లాడ్జిలో బందించి దుడ్డుకర్రలు, ఫైబర్ లాఠీలతో కొడుతూ చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పొడుగు కృష్ణవేణి, దన్నాన గోవింద పాల్గొన్నారు.

## లైనింగ్ షోయింగ్‌తో అధిక పంట దిగుబడి



**బాడంగి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** బాడంగి మండలం ముగడ యూనిట్లోని ముగడ గ్రామానికి చెందిన రైతు మర్రాపు సత్యం రెండు ఎకరాల పొలంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ లైనింగ్ షోయింగ్ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి జి సూర్య ప్రకాష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎమ్.టి. తులసి, ఎల్.వన్.వై. ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ విధానంతో వరి చేను సమంగా పెరుగుతుందని, దుబ్బు బాగా అభివృద్ధి చెందుతుందని, పురుగులు-తెగుళ్లు తగ్గుతాయని, గాలి చొరబడటంతో పంటకు తగిన ఆక్సిజన్ అందుతుందని రైతులకు వారు అవగాహన కల్పించారు తద్వారా దాని ఫలితంగా దిగుబడి గణనీయంగా పెరుగుతుందని, కావునా అందరూ రైతులు లైనింగ్ షోయింగ్ విధానాన్ని అనుసరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఐసీర్ప్ గౌరమ్మ, అన్నపూర్ణమ్మ, లీడ్ ఫార్మర్ ధనలక్ష్మి, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం: యూటీఎఫ్




**బొబ్బిలి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** యుటియఫ్ 52 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బొబ్బిలి లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యా రంగ రక్షణ కోసం యుటియఫ్ నిరంతరం పోరాడుతుందని ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న ప్రభుత్వ విద్యా రంగ రక్షణ కోసం నికరంగా పోరాడుతుందని తెలిపారు. నేడు విద్యా రంగం లో బోధనేతర పనుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఉపాధ్యాయుడు ఏ పని చేసిన అంతిమ లక్ష్యము విద్యార్థి కావాలి తప్ప సమాచార సేకరణ కాదని ఇక నైనా ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో యుటియఫ్ జెండా ను సీనియర్ నాయకులు ఎన్. అజయ కుమార్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కేశవ రావు మన్యం జిల్లా కార్యదర్సులు శంకర రావు, రామకృష్ణ బొబ్బిలి డివిజన్ నాయకులు సత్యనారాయణ, శశిభూషణ రావు, వెంకట రావు,చంటి, బి. రమేష్,సుధాకర రావు, శంకర రావు,పోలి నాయుడు, అనంత్, శివ ప్రసాద రావు, ఎల్. శ్రీనివాసరావు,సత్యనారాయణ, వి. శంకర రావు, జగన్ పాల్గొన్నారు.









# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**– వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**– జిల్లాలో 2,74,208 మంది రైతులకు**

**రూ. 186 కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ**



**కోటబొమ్మాళి, ఆగస్ట్ 10, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పంట ఉత్పాదకతను మెరుగుపరచేందుకు, మార్కెట్ సౌకర్యాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవలే రైతులకు అన్నదాత సుఖిభవ పథకాన్ని అమలు చేశామని అన్నారు. జిల్లాలో 2,74,208 మంది రైతులకు రూ. 186 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. పంటల పెట్టుబడి ఖర్చుల కోసం పథకం నగదు ఉపయోగపడ్డాయని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేయటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహన్ రావు, రైతులు, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తి విడనాడాలి

**రౌడీషీటర్లు,నేర చరిత్ర గల వారికి కౌన్సెలింగ్**



**శ్రీకాకుళం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్ఐలు రౌడీషీటర్లకు,నేర చరిత్ర గలవారికి,పాత నేరస్తులకు, చెడునడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో శ్రీకాకుళం రెండువ పట్టణ, గార,జలుమూరు తోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషనులో రౌడీషీటర్లకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ మేరకు పాత నేరస్థులు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమం చేపట్టారు.చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షిందిలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసు వారి ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఎవరైనా సత్ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు చేస్తామని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీసు శాఖ ఎల్లపుడూ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని, నేర ప్రవృత్తి విడనాడాలి అని హితవు పలికారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి



**పలాస, ఆగష్టు 10, మేజర్‌న్యూస్:** ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంకు సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని బ్యాంక్ డైరెక్టర్ కంద ప్రసాదరావు కోరారు.ఆదివారం పలాస బ్రాంచ్ ఆవరణలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా ప్రసాదరావు మాట్లాడుతూ జాతీయ బ్యాంకులకు ధీటుగా ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు అందుబాటులో ఉందని,దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖాతాదారులకు బ్యాంక్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దీనిలో భాగంగానే ఖాతాదారులకు చెందిన పిల్లలకు ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నామని అన్నారు.ఈ అవార్డులు ప్రతి ఏడాది అందజేస్తున్నామని,ఈ వరవడిని దీర్ఘకాలికంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున, ఇంటర్ లో ప్రతిభ చూపిన ఏడుగురు విద్యార్థులకు 7500 చొప్పున నగదు బహుమతిని అందజేశారు. విజయనగరం జోన్ జోనల్ మేనేజర్ జక్కా శ్రీనివాసరావు, బదిలీపై తెనాలి వెళుతున్న మేనేజర్ జి. ఎల్. వి ప్రకాష్ రావు, బ్యాంక్ మేనేజర్ కనకమాలక్ష్మి, బ్యాంక్ సిబ్బంది రంజిత్ కుమార్, భరత్ కుమార్, కృష్ణ సాయి శివకృష్ణ ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కేజీలు గంజాయితో వ్యక్తి అరెస్టు




**పలాస, ఆగష్టు 10, మేజర్‌న్యూస్:** పలాస రైల్వే స్టేషన్ లో ఒడిషా రాష్ట్రానికి చెందిన రాహుల్ బ్యూరో అనే వ్యక్తి నుంచి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పలాస రైల్వే జి ఆర్ పి ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.పలాస జి ఆర్ పి రైల్వే పోలీసు స్టేషన్ లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రానికి చెందిన రాహుల్ బ్యూరో అనే వ్యక్తి పలాస రైల్వే స్టేషన్ లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా రాహుల్ బ్యూరో బ్యాగ్ ను పరిశీలించగా రెండు బ్యాగుల్లో నాలుగు కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి నిందుతుడును అదుపులో తీసుకున్నామని అన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పలాస జి ఆర్ పి ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చే సు ం కో వ డా ని కి Meekosam.ap.gov.in%(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడిని కలయిక ధర్మాన కృష్ణ చైతన్య





**సారవకోట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చోడసముద్రం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నక్క హటకేశ్వరావు , సూరపు కోటేశ్వరరావు, వరుదు సత్యనారాయణ వరుదు అప్పారావు పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ డి ఎల్ డి ఏ చైర్మన్ నక్క తులసీదాస్ జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యాంసుందర్, సర్పంచ్ అరియపల్లి రాము, మండల ప్రధాన కార్యదర్శి ధర్మాన రామకృష్ణ , కళ్యాణం శ్రీనివాస్ మండల కార్యవర్గ సభ్యులు కత్తిరి అప్పలనాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ధర్మాన కృష్ణ చైతన్య

**సారవకోట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం మాకివలస గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన నక్క సాయికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ డి ఎల్ డి ఏ చైర్మన్ నక్క తులసీదాస్ జిల్లా కార్యదర్శి యాళ్ల శ్యాంసుందర్, మండల ప్రధాన కార్యదర్శి ధర్మాన రామకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు కత్తిరి అప్పలనాయుడు , కళ్యాణం శ్రీనివాస్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో మృగాళ్ల రాజ్యం

### విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు



**ఆరిలోవ, ఆగస్టు10, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి మహిళలకు రక్షణ కరువైందని నిత్యం భయభ్రాంతులతో బ్రతుకుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు విమర్శించారు. మహిళల భద్రత కోసం నాడు జగన్మోహన్ రెడ్డి బలమైన దిశ చట్టాన్ని తీసుకొస్తే కూటమి ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 12వ వార్డు, నెహ్రూ నగర్ లో 27బూత్ లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు గడప గడపకు వెళ్లి చంద్రబాబు చేసిన మోసాన్ని వివరంగా కరపత్రం ఇచ్చి వివరించారు. చంద్రబాబు చేసిన మోసాలను ఎలా తెలుసుకోవాలో క్యూర్ కోడ్ తో ఉన్న కరపత్రం అందజేసి వివరించారు. మహిళల రక్షణ కోసం గతంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మహిళల రక్షణ ధ్యేయంగా దిశా చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. అనుకోని అఘాయిత్యాలు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్, సంతోష్,బంధం శ్రీను,జేమ్స్,ఈగల బుజ్జి,చందక రత్నం,సత్యవతి,వరహాలు,సంజీవ్,శ్రీనివాస్ రెడ్డి,మోహన్,కిషోర్ రెడ్డి,మొల్లి అప్పలరాజు,అర్జున్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంధానికి ప్రతీక రాఖీ



**గాజువాక, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** సోదర, సోదరీ మణుల బంధానికి ప్రతీక రాఖీ అని , ఈ పండుగను మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటారని జీవి ఎంసి సిపిఐ ఫ్లోర్ లీడర్, 72 వార్డు కార్పొరేటర్ ఏ జె. స్టాలిన్ పేర్కొన్నారు . చైతన్య నగర్ లోని గౌతమ బుద్ధ గ్రంథాలయం లో జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వ విద్యా లయం బ్రహ్మ కుమారి లు వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ , గ్రంథాలయ ప్రతినిధులు, సిపిఐ నాయకులు ఎల్లేటి శ్రీనివాస్ ,అప్పారి విష్ణు మూర్తి, గ్రంథాలయ ప్రతినిధులు ఎస్.వి.సుబ్బారావు , జె. వెంకటేశ్వర రావు లకు బ్రహ్మ కుమారి లు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారి ప్రతినిధులు శాంతి, శ్రీను పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌ను రక్షించాలి




**ఉక్కు నగరం, గాజువాక, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు డిమాండ్ చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉక్కునగరం లో ఆటల పోటీలు, సైకిల్ ర్యాలీ లను 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మరియు స్టీల్ సిఐటియు,ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని నేడు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సమర్థించడం దురదృష్టకరమని అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాన్ని తుంగలో తొక్కి ఉత్తరాంధ్ర ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని ఆయన విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ద్వారా అనేక మంది నిరుద్యోగులు, ప్రధానంగా నిర్వాసితులకు ఉపాధి లభిస్తుందని తద్వారా ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ఆశించి తమ విలువైన భూములను ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా తన అభిప్రాయాన్ని తెలిపినప్పటికీ విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ ప్రతిఘటించకపోవడం వల్ల ప్రజలు ఆందోళనకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. స్టీల్ యాజమాన్యం, స్టీల్ మంత్రిత్వ శాఖలు ఇక్కడ చదువుకునే పిల్లలను చదువుకు దూరం చేస్తూ వారి మానసిక ఆనందాన్ని దూరం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ నేడు కర్మాగారంలో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తూ కర్మాగార భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రధానంగా కాంట్రాక్ట్ కార్మికులలో అధిక సంఖ్యలో నిర్వాసితులు ఉన్నారన్న సంగతి తెలీదా అని ప్రశ్నించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యాలు తమ వైఖరిని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, పుల్లారావు, మొహిద్దిన్, నర్సింగరావు, దుర్గాప్రసాద్, రమణ, మహేష్ తదితరులతో పాటు ఉక్కు నగరంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ ఆటల పోటీల్లోనూ, సైకిల్ ర్యాలీ లోను పాల్గొన్నారు.

## ఘనంగా విజయ దుర్గా దేవి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



**గాజువాక, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** కొత్త గాజువాక హైస్కూలు రోడ్డు,కృష్ణానగర్ కొండపై వేంచేసి యున్న శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో 11 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఏటా శాస్త్రోక్తంగా నిర్వహించే వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో శేష హోమములు,ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో భక్తులు వందలాదిగా పాల్గొన్నారు.పంచామృతా అభిషేకం అనంతరం నూతన వస్త్రంతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.కొండ ప్రాంతంలో వెలసిన ఈ తల్లిని దర్శిస్తే సకల కోర్కెలు నెరవేరుతాయన్నది భక్తుల విశ్వాసం.కృష్ణానగర్,జోగవానిపాలెం,బొజ్జన్న కొండ,పెంటయ్య నగర్,గణేష్ నగర్ ప్రాంతాల మహిళలు ఉదయాన్నే ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అర్చక బృందం పర్యవేక్షణలో ఆలయ గర్భగుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఆలయ సన్నిధిలో వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఆలయ ధర్మకర్తలు పల్లా కుమార్ యాదవ్,పల్లా సురేష్ కుమార్ యాదవ్,యలమంచిలి మణిలక్ష్మి యాదవ్ ల సారధ్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.శ్రావణ మాసంలో అమ్మవారి వార్షికోత్సవం రావడంతో భక్తుల తాకిడి ఎక్కువైంది.కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

## పిఏసిఎస్ సొసైటీ ఛైర్మన్‌గా రౌతు నాగరాజు



**ఆనందపురం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస పిఏసిఎస్ సొసైటీకి జనసేన నాయకులు రౌతు నాగరాజు ఛైర్మన్గా నియమితులయ్యారు. అందుకు భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ , రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్ సందీప్ పంచకర్ల, జనసేన నాయకులుశాఖరి శ్రీనుబాబు, కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీను, శ్రీకాంత్, మండల ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి,ఉపాధ్యక్షులు బాలు శివకృష్ణ , డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, ఎం సి డైరెక్టర్ రామలక్ష్మి, బో ద్దాపు గోవింద్ జాన కృష్ణ, ప్రశాంత్, నాని, నర్సింగరావు, సురేష్, రాజు, లోడగల సురేష్, అభి, బంగారు నాయుడు, శంకర్, కొనిదల శంకర్రావు, సుబ్బు, తదితర మండల జనసేన నాయకులకు వీర మహిళలకు, అందరికీ కృతజ్ఞతలు.

# చందకలో “బాబు షూరిటీ మోసం గ్యారంటీ”

### ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**ఆనందపురం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం చందక గ్రామంలో వైఎస్సార్సీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు నేతృత్వంలో, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం ఆధ్వర్యంలో “బాబు షూరిటీ మోసం గ్యారంటీ” కార్యక్రమం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. గత 14 నెలలుగా కూటమీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సూపర్ సిక్స్ పథకాలు, కొత్త పింఛన్లు, బస్సు సౌకర్యం వంటి వాగ్దానాలు నెరవేరలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో కరపత్రాలు పంపిణీ చేస్తూ, వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి నిజాలను తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. సంపద సృష్టి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ ప్రజల పక్షాన నిలుస్తూ, అధికారంతో సంబంధం లేకుండానే సేవ చేస్తుందని అన్నారు.

# పద్మనాభంలో నకిలీ వైద్యుల అరాచకం!

(మొదటి పేజీ తరువాయి)

పద్మనాభం మరో ఉద్దానంగా మారుతుంది. ఇక్కడ గ్రామాలలో ఉన్న చాలా మంది కిడ్నీ రోగులుగా మారిపోతున్నారు. భద్రయ్య పేట కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కారణం కలుషితమైన నీరు ఒకటైతే, దీనికి తోడు పద్మనాభంలో నకిలీ ఆర్ఎంపి వైద్యుల బిగ్ మాఫియా కూడా కారణం అవుతుంది. భద్రయ్యపేట కిడ్నీ వ్యాధిగ్రస్తులను అడ్డాగా చేసుకుని ఈ నకిలీ వైద్యులు కాసులు దండుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం భద్రయ్యపేటలో అధికారులు పర్యటించి మంచినీళ్లు శాంపిల్లను తీసి పరీక్షకు పంపించడం జరిగింది. ఇటీవల వెలుగులోకి వచ్చిన భద్రయ్య పేట కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఘటనలను వరుసగా వైద్య పరీక్షలు చేసిన తర్వాత ఆ గ్రామ వాసులకి చిన్న చిన్న అనారోగ్య%శీ% పాల అయినప్పుడు స్థానికంగా అందుబాటులో ఉండే వైద్యులతో వైద్యం చేసుకోవడం వల్ల బాధితులకు పెయిన్ కిల్లర్స్ ,యాంటీ బయోటిక్స్ అధిక మోతాదులు చేయడం వల్ల వారికి తాత్కాలికంగా ఉపశమనం పొందినప్పటికీ కూడా ప్రస్తుతం వారందరూ కిడ్నీ వ్యాధిగ్రస్తులుమారారని జిల్లా వైద్య బృందం తెలియజేసింది.



### ప్రజల ప్రాణాలతో చెలగాటం..

జిల్లా స్థాయి అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించవచ్చుగాని అధికారులు ఆ దిశగా ప్రయత్నించడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాలలో నకిలీ ఆర్ఎంపీ వైద్యులు రెచ్చిపోతున్నారు. పరిమితికి మించి వైద్యం చేయడం, వ్యాధులు నయమైతే ఓకే... లేకుంటే అవస్థతకు గురి అయితే సైలెంట్ గా సైడ్ అవ్వడంలో కొందరు ఆర్ఎంపీ వైద్యులు రాటు దేలారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు భద్రయ్యపేటలో జరిగే పరిస్థితి అదే. ధనార్జనే ధ్యేయంగా తమకు అచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో కొందరు ఆర్ఎంపీ వైద్యులు చెలగాటమాడుతున్నారు. ఆర్ఎంపీ వైద్యులు పరిమితికి మించి చేసిన వైద్యంతో ప్రజలు అవాస్తతకు గురై చనిపోయిన, ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.



### ప్రతి చిన్న వైద్యానికి భారీగా డబ్బులు వసూళ్లు..

పద్మనాభం మండలంలో ఎటువంటి ఆధారం లేకుండా ,ఎటువంటి గుర్తింపు పత్రం లేకుండా ,ఎటువంటి అనుభవం లేకుండా ,వివిధ ప్రాంతాల్లో వివిధ పనులు చేసుకున్న వారు కూడా కొంతమంది ఆర్ఎంపీ వైద్యులుగా చలామణి అవుతున్నారు. వీరిని ఏ గ్రామీణ వైద్యుల సంఘం గుర్తించినప్పటికీ , ఎటువంటి వైద్య ఆరోగ్య సంబంధిత అనుభవం లేకపోయినప్పటికీ ,వీరికి ఎటువంటి గుర్తింపు నమోదు లేనప్పటికీ ,ప్రతిరోజు గ్రామాల్లో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఇళ్ల వద్దకు వెళ్లి రోగులను వివరాలు తెలుసుకుని వారికి చేయవలసిన దానికంటే ఎక్కువ మోతాదుల్లో ఇంజక్షన్లు చేయడం వల్ల , చిన్న రోగాలకి కూడా భయంకరమైన వైద్యాలు చేస్తూ అమాయక ప్రజల దగ్గర డబ్బు గుంజుకుంటున్నారు

### భద్రయ్య పేటలో దయనీయ పరిస్థితులు..

ముసలివారు పేదవారు దూర ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రులకు వెళ్లలేక ఇంటి వద్దకే వచ్చిన వైద్యులతో వైద్యం చేయించుకోవడం వల్ల వారు మరింత ప్రమాదంలో పడుతున్నారు. వచ్చి రాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. భద్రయ్య పేట కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కారణమైన కలుషితమైన నీరు ఒకటైతే టే ప్రమాదమైనది ఈ వచ్చి రాని నకిలీ ఆర్ఎంపి వైద్యులు మరో కారణంగా కనిపిస్తుంది. జిల్లా వైద్యుల బృందం భద్రయ్యపేటలో పర్యటించి మంచినీళ్లు శాంపిల్లను తీసి పరీక్షకు పంపామని వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

చిన్న చిన్న రోగాలకు ,కీళ్ల నొప్పులకు, ఒళ్ళ నొప్పులకు ,గ్యాస్ట్రిక్ వంటి సమస్యలకు , తప్పుడు వైద్యం మరో కారణమని అన్నారు.

### నష్టం ఏంటి?

యాంటీబయోటిక్స్ దీర్ఘకాలంగా వాడటం వల్ల కిడ్నీలే కాదు...శరీరంలోని ఇమ్యూనిటీపై కూడా ప్రభావం పడుతుందని పలువురు వైద్యులు అంటున్నారు. వైద్యుని వద్దకు వెళ్లేముందు కనీస అవగాహన ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. పెయిన్ కిల్లర్ ఇవ్వాలంటే తొలుత సదరు రోగి కిడ్నీ పనితీరు తెలుసుకోవాలని, అప్పటికే కిడ్నీ జబ్బు ఉంటే పెయిన్ కిల్లర్ ఇస్తే చాలా ప్రమాదకరమను చెప్పారు. ఇక తక్కువ రక్తపోటు ఉన్న రోగికి కొన్ని రకాల పెయిన్ కిల్లర్స్ ఇవ్వకూడదని ఇది కూడా ప్రమాదకరమేనని వెల్లడించారు. కొందరు నకిలీ వైద్యుల నిర్వాకం వల్ల గ్రామీణ ప్రజలు కిడ్నీ రోగులుగా మారుతున్నారని పలువురు చెబుతున్నారు.

### చర్యలు తీసుకోవాలి..

జిల్లాలో ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న వైద్య వ్యాపారంలో ఎన్నో లోసుగులు, అక్రమాలు బహిర్గతమవుతున్నా.. సంబంధిత శాఖ ఉదాసీనం గా వ్యవహరించడం గమనార్హం. పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తున్నది. ఫిర్యాదులు అందినా ఆఫీస్ నుంచి కాలు బయట పెట్టకుండానే మమ అనిపించడం, మామూళ్ల మత్తులో మునిగి తేలడం రివాజుగా మారింది. దీంతో అక్రమార్కుల వైద్య దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నకిలీ ఆర్ఎంపి వైద్యుల హవా కొనసాగుతుంది. డి ఎం అండ్ హెచ్ ఓ అలాగే జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## అప్పన్న తిరు నామాలపై
# వ్యాపార ప్రకటనలా?

### సింహాచలం దేవస్థానం అధికారులపై గంటా ఆగ్రహం





**విశాఖపట్నం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** సింహాద్రి అప్పన్న తిరు నామాలపై జి.ఆర్.టి. వ్యాపార ప్రకటన తీవ్ర ఆక్షేపనీయమని.. తక్షణమే తొలగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దేవస్థానం అధికారులను ఆదేశించారు. సింహాచలం కొండపైన రాజగోపురం ఉత్తర ద్వారం దగ్గర శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శాశ్వత షెడ్ కు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ కొండపైన స్వామివారు తప్ప ఇంకెవరూ కనిపించకూడదని పేర్కొన్నారు. స్వామి నామాలు చేయించిన దాతల ప్రచారం కోసం వేరే మార్గాలు చూడాలే తప్ప.. వాటిపై తమ సంస్థ పేరు రాసుకోవడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బ తింటాయన్నారు. ఇప్పటికే దీనిపై అనేకమంది భక్తులు, ధార్మిక సంస్థల వారు ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. తక్షణమే ఆ సంస్థకు నోటీసు ఇచ్చి నామాలపై నుంచి లోగో తొలగించాలన్నారు. స్వామిపై భక్తితో విరాళాలిచ్చి దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చే దాతల వివరాలు గోప్యంగా ఉంచాలని సూచించారు. రాష్ట్రంలోని ఆలయాల పాలక మండలి నియామక జాప్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అసంతృప్తి వ్యక్తపరిచారని, తొందర్లోనే ఆ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. స్వామివారి కళ్యాణోత్సవాలు ఇతర ఉత్సవాల నిర్వహణకు తాత్కాలిక షెడ్లు నిర్మాణానికి ఏటా అధికారులు ప్రయాస పడుతున్నారని.. శాశ్వత షెడ్ ను నిర్మించాలన్న శ్రీ చైతన్య కాలేజీ ఆలోచనను గంటా అభినందించారు. ఎంతో ప్రాశస్త్యమున్న సింహాచలం ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. వైకుంఠవాసుల మెట్ట, శ్రీ కృష్ణ దేవరాయల విజయస్తూపం వంటి చారిత్రక ప్రదేశాలకు విశేష ప్రాచుర్యం కల్పించాలని చెప్పారు. తిరుపతి, శ్రీశైలం మాదిరిగా స్వామి దర్శనానికి వచ్చే భక్తులు కుటుంబంతో కొండపై ఒకరోజు ఉండి వెళ్లేలా సందర్శనీయ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. దీని కోసం కొత్తగా కాటేజీలు, గెస్ట్ హౌస్ లు నిర్మించాలని, సింహాచలం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని వెల్లడించారు. తన నియోజకవర్గంలో ఉన్న భూములపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు నిజానిజాలు విచారణ చేసి ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధినైన తనకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని ఎండాడ భూముల ఆరోపణలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. తప్పు చేసిన వారు తప్పించుకోకూడదనే ఆలోచనతోనే తాను.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖలు రాశామన్నారు. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇ.ఓ. వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ పి.వి. నరసింహం, శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బి.ఝాన్సీ లక్ష్మీభాయ్, వై.ఆకాష్, ఏజీఎం లు కొల్లి వెంకట రమణ, ఎంవీ సురేష్, స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్, ప్రధాన అర్చకుడు కర్రి సీతారామాచార్యులు, కూటమి నాయకులు పంచదార్ల శ్రీనివాస్, శాఖారి శ్రీనివాస్, గుసిడి అవినాష్, ముగ్గు కిరణ్, రాజు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో నీరుగారుతున్న గిరిజన క్రీడాకారుల లక్ష్యం

**ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని మినీ క్రీడా మైదానాలు పట్టించుకోని అధికారులు, ప్రభుత్వాలు**





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 10 (మేజర్ న్యూస్):** పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుతోపాటు మంచి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యం నీరుగారుతోంది.గతంలో గుమ్మలక్ష్మీపురం,జియమ్మవలస మండలాల్లో క్రీడా పాఠశాలలు, మైదానాలను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. ఏళ్లు గడుస్తున్న అవి నేటికీ కార్యరూపం దాల్చలేదు. మన్యం ప్రాంతంలో ప్రతిభ కలిగిన వందలాది మంది గిరిజన క్రీడాకారులు ఉన్న వారికి సరైన ప్రోత్సాహం లేకపోవడంతో తమలోని ప్రతిభను బయటకు తీయలేక మరుగున పడుతున్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, పరుగు పందెం, జావలెన్ త్రో, షార్ట్ ఫుట్, విలువిద్య, ఫెన్సింగ్ వంటి విభాగాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఏజెన్సీలో ఎంతోమంది ఉన్నారు. స్థానికంగా పలు పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, పిడిలు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ మన్య ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారు. స్థల సేకరణతోనే సరి... గుమ్మ లక్ష్మీపురం, జియమ్మ వలస మండలం, రావాడ రామభద్రపురంలో క్రీడా పాఠశాలల ఏర్పాటుకు గతంలో అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. ఒక్కొక్క మైదానానికి ఆరు ఎకరాల స్థలంలో కోటి 60 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేశారు. కానీ నేటి వరకు పనులు మాత్రం ప్రారంభం కాలేదు. స్థల సేకరణతోనే సరిపెట్టి చేతులు దులుపుకున్నారు. మరోవైపు గుమ్మలక్ష్మీపురంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులు గత ఐదేళ్లుగా మధ్యలోనే నిలిచిపోయాయి. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించకపోవడంతో ఆయా పనులను నిలిపివేశారు. జాతీయ స్థాయిలో రాణిస్తున్న గిరి పుత్రులు.... గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో చదువుతున్న విద్యార్థులు గత కొన్నేళ్లుగా క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణిస్తూ మట్టిలో మాణిక్యాలుగా గుర్తింపు పొందుతున్నారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో కురాసింగి గ్రామానికి చెందిన కరాటే క్రీడాకారిణి తోయక శిరీష శ్రీలంకలో సైతం మంచి ప్రతిభను కనబరిచి దేశానికే గుర్తింపు తీసుకు వచ్చింది. కొత్తగూడ ఆశ్రమ పాఠశాల విద్యార్థి మండంగి శేఖర్ ఫెన్సింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయి లో కాంస్యం పతకం సాధించాడు. జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటున్నాడు. ఇదే పాఠశాలలో చదువుతున్న మండంగి శ్యామ్ సుందర్ జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. భద్రగిరి ఏపీ గిరిజన గురుకుల బాలికల (పిటిజి) పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి జోనల్ పోటీల్లో ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుని జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చారు. క్రీడా శిక్షణ నిరంతరం అందిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా మన్యం విద్యార్థులు రాణించడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అధికారుల ప్రోత్సాహం అంతంత మాత్రమే.... క్రీడా సమయాల్లో తప్ప మిగతా రోజుల్లో ఐటిడిఎ అధికారులు, ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అంతంత మాత్రంగానే ఉంది. వారికి సరైన ఆధునిక పరికరాలు లేకపోవడంతో స్థానికంగా శిక్షణ నామమాత్రం గానే అందుతోంది. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న ఆ ప్రతిభ స్థానికంగానే ఉండిపోతుంది. 100 మందిలో ఒక విద్యార్థి మాత్రమే ఉత్తమ క్రీడాకారునిగా గుర్తింపు పొందుతున్నారు. మిగతా వారిలో ప్రతిభ ఉన్న ప్రోత్సహం లేక మన్యంలోనే ఉండిపోతున్నారు.




## 1100తో అర్జీల సమాచారం తెలుసుకోవచ్చు: కలెక్టర్



**పార్వతీపురం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లో సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మీకోసం వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## ఏటీఎంను దొంగతనం చేస్తుండగా పట్టుబడిన దొంగ



**పాచిపెంట, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ఏటీఎంలో దొంగతనం చేస్తుండగా పట్టుబడిన దొంగను పోలీసులు అదుపులోకి తీసుకొని వివరాలు గోప్యంగా ఉంచారు. పాచిపెంట ఎస్సై కే వెంకట సురేష్ కథనం మేరకు మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో గల బ్యాంకు ఆఫ్ బరోడా లో శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఏటీఎంకు అమర్చిన సీసీ కెమెరాలు దొంగలించడమే కాకుండా ఏటీఎం మిషన్ కొద్ది భాగం ధ్వంసం చేయడంతో స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.బ్యాంక్ అఫ్ బరోడా జాయింట్ మేనేజర్ ఎల్ దేవి గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై వెంకట్ సురేష్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి పేరు, ఆ వ్యక్తి ఏ గ్రామానికి చెందిన వాడనేది పూర్తి వివరాలను త్వరలో పత్రికా ముఖంగా తెలియజేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## చిలకాంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు



**గరుగుబిల్లి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిలకాం గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికి కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తగు చర్యలు చేపట్టారు.చిలకాం గ్రామ పంచాయతీలో విద్యుత్ ఫార్మర్ మరమత్తు లకు గురవడంతో గ్రామస్తులు ఇబ్బం దులకు గురవుతుండేవారు.విద్యు త్తు ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గురవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయంను అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లారు.దీంతో చిలకాం గ్రామంలోని విద్యుత్ సమస్య పరిష్కారం నిమి త్తం కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి సంబంధిత విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.విద్యుత్ సమ స్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడంతో ఈసందర్భంగా శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రంథాలయాలకు శివశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత



**పాలకొండ, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** డిజిటల్ దిశగా అడుగులు వేస్తున్న గ్రంథాలయాలకు చేయూత నిస్తున్న శివశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ స్థానిక శాఖా గ్రంథాలయానికి బెంగుళూరుకు చెందిన శివశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ లో భాగమైన శిక్షణా ఫౌండేషన్ డెల్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో 2 కంప్యూటర్లు,1 స్మార్ట్ టీవీ,1 స్మార్ట్ ఫోన్ ను బహుకరించారు. వీటిని ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు కు శిక్షణా ఫౌండేషన్ నుండి జిల్లా మాస్టర్ ట్రైనర్ వల్లిదేవి ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ గ్రంథాలయాలను ప్రోత్సహించడం మరియు శాఖా గ్రంథాలయలలో డిజిటల్ యాక్సెస్ ను కల్పించడం ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు.త్వరలో ఈ కార్యక్రమం ద్వారా ఉచిత ఇంటర్నెట్ సేవలు కల్పించి తర్వాత శిక్షణ పీడియా అనే వెబ్ అప్లికేషన్ తో పాటు,డిజిటల్ లిటరసీ, డిజిటల్ స్కిల్స్ పైన ఈ ఉమ్మడి జిల్లాలో 50000 మంది లబ్ధిదారులుగా అనగా యువతీ యువకులు,వయోజనులు,విద్యార్థిని, విద్యార్థులు మహిళలు, స్వయం శక్తి సంఘాలు,నిరుద్యోగులకు డిజిటల్ సేవలను అందుబాటులో ఉండేటట్లు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ శ్రీకాకుళం (ఉమ్మడి )జిల్లాలో 16 శాఖా గ్రంథాలయాలకు అందులో పాలకొండ శాఖా గ్రంథాలయం నకు అవకాశం దక్కింది.ఎక్కువ మంది పాఠకులు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## చెరువు కాదు.. నీట మునిగిన వరి పంట పొలం



**సీతానగరం ఆగస్టు 10 మేజర్ న్యూస్:** మండలం చినబోగిలి గ్రామానికి చెందిన బొరపరెడ్డి అప్పారావు, బొరపరెడ్డి సత్యంచెందిన వరి పంట పొలం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ పంట పొలానికి సంబంధించి కల్వర్టు పాడైపోయి పూడిక పడింది, అందువలన క్రిందికి నీరు వెళ్లే దారి లేక సుమారు రెండు ఎకరాల పంట పొలం నాశనం అయ్యిందని, ఆగస్టు ఐదవ తేదీన కురిసిన వర్షానికి కూడా ముంపుకు గురైందని, ఈ విషయం పార్వతీపురం రోడ్లు భవనాల శాఖ ఈఈ గారికి లిఖితపూర్వకంగా తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడం వలన మరల ఈ పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సంబంధిత శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని రైతులు కోరారు.




కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రిక సూర్య లో రిపోర్టర్లుగా ఈ క్రింది సెంటర్‌లలో పనిచేయుటకు కావలెను.

1. గజపతినగరం 2. రాజాం
3. డెంకాడ 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సాలూరు

అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు

9110383594

# దేవానంద్ మాస్టర్‌కు స్వరకిరీటి జాతీయ పురస్కారం



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** శ్రీ శ్రీ కళావేదిక,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదారి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సింగర్స్ ఫెస్ట్ 2025, నాన్ స్టాఫ్ ట్రాక్ సింగింగ్ కార్యక్రమాన్ని మహాలక్ష్మీ గోపాల స్వామి కళ్యాణ మండపం ఏలూరు లో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 150 మంది గాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గుమ్మలక్ష్మీ పురం గ్రామానికి చెందిన గాయకుడు ,రచయిత, పాలక దేవానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వందే మాతరం చిత్రం నుండి వందే మాతర గీతం వరస మారుతున్నది అనే గీతాన్ని ఆలపించి ప్రేక్షకులను రంజింప చేసి ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో ఆయనకు స్వరకిరీటి జాతీయ ప్రతిభా పురస్కారం అంతర్జాతీయ ఛైర్మన్, శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపకులు అందజేశారు. అంతేకాకుండా ఈయన పేరును అంతర్జాతీయ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, టి ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్, అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,మరియు కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా పేరు నమోదు చేసినట్లు ధృవీకరిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అనంతరం పూల మాలలతో, దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి. పార్ధ సారథి పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు, మిత్రులు, బంధువులు, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీలు పూర్తికి చర్యలు



**గరుగుబిల్లి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభి వృద్ధి పనులకు సంబం ధించి గ్రామస్థాయిలో త్వరితగతిన సామాజిక తనిఖీలు పూర్తి చేసేందు కు అవసరమైన చర్యలు చేపడుతు న్నామని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని కొంకడివరం గ్రామ పంచాయతీలో సామాజిక తనిఖీల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులు, మామిడి తోటల్లో నీరు నిల్వ ఉండేలా నిర్మాణం చేపట్టి న ఫారం పాండ్స్ పనులను డి ఆర్ పి లు, ఉపాధిహామీ పథకం క్షేత్ర సహా యకులతో కలిసి ఆదివారం ఎస్ ఆర్ పి పున్నపునాయుడు పరిశీలించా రు.ఈసందర్భంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ పంచా యతీల పరిధిలో సామాజిక తనిఖీ లు పూర్తయిన మేరకు ప్రజా ప్రతి నిధుల సమక్షంలో గ్రామ సభలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీల్లో గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు గ్రామ పంచా యతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించ డం జరుగుతుందన్నారు.గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన దాదాపు 20 కోట్ల 7 లక్షల 46 వేల 472 రూపాయలతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహిస్తు న్నామని ఈసందర్భంగా ఎస్ ఆర్ పి పున్నపునాయుడు తెలిపారు.ఇప్ప టివరకు మండల పరిధిలో 18 విడత లు సామాజిక తనిఖీలు నిర్వహించ డం జరిగిందని ప్రస్తుతం 19 విడత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామస్థాయిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల పై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ సభలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీల్లో చేపట్టిన సామాజిక తనిఖీలుపై గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంను ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో నిర్వహించ డం జరుగుతుందని పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి: వరలక్ష్మి






**పార్వతీపురం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం తరువాత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగటమేగాక బడి మానేసే పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గినట్టు ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయని ఏపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.వరలక్ష్మి అన్నారు. ఆదివారం ఏపి మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా రెండోవ మహాసభ పార్వతీపురం స్థానిక సుందరయ్యభవనంలో జరిగింది. మొదటగా యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.తులసి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. తులసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.శాంతకుమారి గత మూడు మూడు సంవత్సరాల సంఘ నిర్మాణం, పోరాటాల, కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.రమణారావు, వై.మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు వి.రామలక్ష్మి, జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మహాసభలో ఉన్నారు. ఈ సందర్భంగా జి.వరలక్ష్మి మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని అనేక ప్రాంతాల్లో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. దేశంలో 25 లక్షల మంది, రాష్ట్రంలో 85వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారని, దేశంలోని 12 కోట్ల మంది పిల్లలకు మధ్యాహ్న భోజనం సిద్ధం చేసి దేశ భవిష్యత్తును సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకుల్లో నిరు పేద కుటుంబాలకు చెందిన మహిళలే ఎక్కువగా ఉన్నారని, వీరిలో అధిక శాతం వితంతువులు, ఒంటరి మహిళలలేనని అన్నారు. మహిళ సాధికారత కల్పిస్తామని జపంచేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనాన్ని పెంచకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. సుధారాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూ. 600/- లు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 400/- ల వేతనం ఇస్తున్నారని, రాష్ట్రంలో మన యూనియన్ పోరాట ఫలితంగా మరో రూ. 2000/- ల వేతనం అదనంగా సాధించుకున్నామని అన్నారు. ప్రధానమంత్రి పోషణ్ యోజనం, రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్చినప్పటికీ మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కేటాయింపులు అంతంత మాత్రంగానే ఉన్నాయని వివరించారు. ఈ పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకూడదని, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ, మెనూచార్జీలు, కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.20/- లు ఇవ్వాలని, జాతీయ విద్యా విధానం-2020ని రద్దు చేయాలని, కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించకూడదని, తొలగించబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, పాఠశాలల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటుచేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట సమయంలో అగ్ని ప్రమాదానికి గురైన వారికి నష్ట పరిహారం 20 లక్షల రూపాయలు చెల్లించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రతీ నెల వేతనాలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులతో వర్కర్ల తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గల అన్ని మండలాల నుండి మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు.నూతన కమిటీ ఎంపిక జిల్లా నూతన అధ్యక్షులు జి.తులసి, ప్రధాన కార్యదర్శి వై.శాంతికుమారి కోశాధికారి కె.మీనాకుమారి జిల్లా కమిటీ సభ్యులుగా యు.లక్ష్మి, కె.ఉష, పావని, కళ్యాణి, సుశీల, గౌరమ్మ, రజిని, సావిత్రమ్మ, షబానాను ఎన్నుకున్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ గ్రామంలో ఆరోగ్యం బాగోలేక, టిడిపి కార్యకర్త తోయక కిరణ్ ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మీకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వారికి 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విజయోత్సవ ర్యాలీ




**పాలకొండ, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** రైతులకు అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పాలకొండలో ఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జయకృష్ణ ఆధ్వర్యంలో శాసనసభ్యుల కార్యాలయం నుంచి ఏఎంసీ కార్యాలయం వరకు ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గంట సంతోష్, అనిల్, గర్భన సత్తిబాబు, పాలకొండ నియోజకవర్గంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో అంగరంగ వైభవంగా సువర్ణ పుష్పార్చన



**విజయనగరం టౌన్, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** శ్రీమహాలక్ష్మిని భారతీయ సంప్రదాయం ఆరాధిస్తుంది. ఆదిలక్ష్మి సంకల్ప బలానికి ప్రతీక. అవరోధాల్ని అధిగమించి కలను నిజం చేసుకోడానికి సాగించే ప్రయాణంలో 'ధైర్యలక్ష్మి'అండగా నిలుస్తుంది. విజయ సాధనకు కావలసిన నైపుణ్యాన్ని మేధస్సును 'విద్యాలక్ష్మి' అందిస్తుంది. 'ధాన్యలక్ష్మి' భోజనం రూపంలో శారీరక దృఢత్వాన్ని ఇస్తుంది. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సాధన సంపత్తితో మనం సాగించే పోరాటం మనల్ని గెలుపు వైపు 'విజయలక్ష్మి' నడిపిస్తుంది. మంగళ స్వరూపిణి, నిత్య సౌభాగ్యవతికి పసుపుకుంకుమలు సమర్పించారు, ఆ హిరణ్యవర్ణకు సువర్ణ పుష్పార్చన గావించారు. శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు శ్రీ క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో సువర్ణ పుష్పార్చన గావించారు. ఈ ఉత్సవంలో సముద్రాల గురుప్రసాద్, గిరిజా ప్రసన్న దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆచార సంప్రదాయలు కాపాడాలి



**సీతంపేట, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ఒండ్రు జ్వాలా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లోఆదివాసీల ఆచార సాంప్రదాయాలు పరిరక్షణకు కృషి చేయాలని నూక సన్యాసిరావు డైరెక్టర్ అర్ట్స్ సంస్థ వారు మాట్లాడుతూ 2002 నుంచి అర్ట్స్ సంస్థ ద్వారా ఆదివాసి మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అలాగే ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయ పరిరక్షణకు ఆదివాసి కాలచక్రము మరియు ఆదివాసి సవర జాతపు సరాగాలు పుస్తకాలలో ప్రచురించి వాటిని అనేక ఆదివాసి పెద్దలతో ప్రచారం చేయడం జరిగిందని అని వారి యొక్క సాంస్కృతిక వ్యవసాయ విధానాలు పంటలు మరియు సంస్కృత పండగలు వాటిలో ఉండే మూలాలను ఆదివాసీలు చాలా నైపుణ్యంతో వారు పనిచేయడం జరుగుతుందని వారికి సేవ చేయడం ఎంతో అదృష్టమని అలాగే వారి యొక్క దేవుళ్ళు కొలిచే విధానం గాని వాటిని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదివాసీల అభ్యున్నతకు పాటుపడాలని అలాగే వాళ్ళ సంస్కృతిని గొప్పతనాన్ని తెలుసుకోవాలని అందుకొరకు ప్రతి ఒక్కరు ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలని అర్ట్స్ సంస్థ ద్వారా సంస్థ ద్వారా రైతు ఉత్పత్తి కంపెనీలో ఏర్పాటు చేసి వారి పండించిన పంటలు మార్కెటింగ్ మరియు వస్తువ విలువ ఆధారిత శిక్షణ కార్యక్రమంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని అలాగే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి వారిని ఉన్నత స్థితిలో తీసుకెళ్లి ఔత్సాయక ఔత్సాహక పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంతో అర్ట్ సంస్థ పనిచేయడం జరుగుతుందని ఈ ఆదివాసి వేళా నీలకంఠాపురం పాచిపంట కురుపాం మండలాల్లో ఆదివాసీతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారిలో ఉండే ఆచారాల్లో పరిరక్షణకు కృషి చేయడం జరిగిందని నూక సన్యాసిరావు డైరెక్టర్ అర్ట్స్ సంస్థ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఒండ్రు జోల పాఠశాల ఉపాధ్యాయురాలు స్వర్ణలత. చంద్రరావు సర్పంచ్ కడగండి రవి గారు బి శంకర్రావు సీఈవో మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ సందీప్ కోఆర్డినేటర్ అర్ట్స్ సంస్థ గౌతమి సీఈవో ఆదివాసి మహిళ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ గోవిందరావు ప్రణీత అర్ట్స్ ప్రతినిధులు మరియు స్థానిక ఆదివాసి మహిళలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఒక పండుగ వాతావరణంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది

## ఎస్‌టిఓ పద్మనాభంకు ఘన సత్కారం



**బొబ్బిలి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** బొబ్బిలి ఉప ఖజానాధికారి పి వి పద్మనాభం దంపతులను ను స్థానిక సెయింట్ ఆండ్రూస్ లుదరన్ చర్చ్ సభ్యులు, డెలిగేట్ జె సి రాజులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు యెస్ టి ఓ పద్మనాభం దంపతులు ఆదివారం ఆరాధనలో పాల్గొని పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్ దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ పద్మనాభంవృత్తి యెడల నిబద్ధత చాటుకుంటూనే సామాజిక బాధ్యతగా అనేక సామాజిక సేవాకార్యక్రమాలు ,ఆత్మాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు గోవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ , పేదలకు ఆహారం,దుస్తులు సమకూర్చడం, మొక్కలు నాటి పరిరక్షించటం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రోటరీ సభ్యునిగా సమాజానికి సేవాలందించటం అభినందనీయం అని తెలియచేస్తూ వారిని దుస్సాలువాతో సత్కరించారు. సమావేశంలో పి వి ఏ మెర్సీ బాయ్ వజ్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గౌరీప్రసాద్ మాస్టారుకు గ్రామస్తులు ఘన సన్మానం



**గరుగుబిల్లి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని అయితే వారు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన సమయంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ అన్నారు. ఇటీవల పదవీ విరమణ చేసిన గుణుపూరు గౌరీప్రసాద్ మాస్టారుకు స్వగ్రామం మార్కొండ పుట్టి గ్రామస్తులు పెద్ద ఎత్తున పౌర సన్మానం చేశారు. గౌరీప్రసాద్ మాస్టారు దగ్గర చదువుకుని ఉద్యోగాలు చేస్తున్న వందలాది మంది విద్యార్థులు ఆదివారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని గౌరీప్రసాద్ మాస్టారు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు గొట్టాపు త్రినాధం అధ్యక్షతన జరిగిన సన్మాన కార్య క్రమంలో గౌరీప్రసాద్ మాస్టారు దంపతులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పదవీ విరమణ సందర్భంగా గౌరీప్రసాద్ మాస్టారుకు స్వగ్రామం మార్కొండ పుట్టి గ్రామంలో ఇంటి స్థలమును ఇవ్వనున్నామని పదవీ విరమణ సన్మాన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో గ్రామస్తులు ప్రకటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యా య మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ గౌరీప్రసాద్ మాస్టారు దంపతులకు స్వగ్రామానికి చెందిన మార్కొండపుట్టి గ్రామస్తులు ఇంత పెద్ద ఎత్తున పౌరసన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఇటువంటి అపూర్వ సత్కా రం జరగడం ఆనందదాయకమని కొనియాడారు. ఈకార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధి కారి సంబంగి శివున్నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మర్రాపు మహేష్, బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి సభ్యులు గొర్లి రవీంద్ర, జెంజేటి తిరుపతిరావు, జంగేటి సింహాచలంనాయుడు,ముని సింహాచలం, సీమల సింహా చలం, తదితరులు గౌరీప్రసాద్ మాస్టారు సేవలను కొనియాడారు.

## గౌరీ నాయుడికు జాతీయ ప్రతిభా అవార్డు ప్రదానం



**లక్కవరపుకోట, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మండలం లోని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త, అభ్యుదయ రచయిత, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్,డాక్టర్ కిలారి గౌరీ నాయుడు జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు పట్టణం మహాలక్ష్మి గోపాల స్వామి కళామందిరంలో నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక రంగాల ప్రతినిధుల సదస్సులో ఈ పురస్కారం ప్రదానం చేశారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, పరిశోధనా, కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని గుర్తించి జాతీయ ప్రతిభా పురస్కారాన్ని సుప్రసిద్ధ సినీ మ్యూజిక్ డైరెక్టర్ సింధు.కే. ప్రసాద్, బిజెపి రాష్ట్ర నాయకురాలు హారిక, బెంగుళూరు సాహిత్య వేదిక ప్రతినిధి ఉమాదేవి, ఈ కార్యక్రమ ముఖ్య అతిథి ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు గౌరీనాయుడుని ఘనంగా సన్మానించి యువసాహితీ పట్టాభిషేకం చేశారు. ముప్పై ఆరుఏళ్ల వయసులో ముప్పై ఆరు కల్చరల్ సంస్థల ఆధ్వర్యంలో ముప్పై ఆరు సాహిత్య పురస్కారాలు అందుకోవడం నా జీవితంలో మరపురాని సన్నివేశంగా పరిగణింప పడుతుందని ఈ సందర్భంగా గౌరీ నాయుడు తెలియజేశారు. గౌరీ నాయుడు సాహిత్య కృషికి జాతీయ స్థాయి గుర్తింపు లభించడం పట్ల రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సన్మానించిన సాహిత్య సంస్థల ప్రతినిధులకు, కార్యక్రమ నిర్వాహకులకు ఈ సందర్భంగా గౌరీనాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం సమాజం పట్ల నా బాధ్యతను మరింత పెంచిందని గౌరీ నాయుడు పేర్కొన్నారు.

## రాత్రి వేళల్లో ఆకతాయిల ఆగడాలకు కళ్ళెం వేసేందుకు ప్రత్యేకంగా గస్తీ

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**విజయనగరం క్రైమ్, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** జిల్లాలో సహేతుకరమైన కారణం లేకుండా అర్ధ రాత్రుళ్ళు బహిరంగంగా తిరిగిన వారిపై కేసులు తప్పవని మరోసారి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగస్టు 10న హెచ్చరించారు. ఇందుకుగాను సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో ప్రతీ రోజూ ప్రత్యేకంగా రాత్రి పెట్రోలింగు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవని, అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విజయనగరం పట్టణంలో రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు, కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, దాసన్నపేట రైతు బజార్, రింగు రోడ్డు, కొత్తపేట, ఐస్ ఫ్యాక్టరీ, జమ్ము, వితి అగ్రహారం, బొబ్బిలి, నెల్లిమర్ల, రాజాం మున్సిపాల్టీల్లో కొన్ని ముఖ్య ప్రాంతాల్లోను పోలీసులు ప్రతీ రోజూ తనిఖీలు చేపడుతున్నారు. రాత్రి 11గంటల తరువాత వ్యాపారాలు, షాపులు, టిఫిన్ బండ్లు మూసి వేసే విధంగా చర్యలు తీసుకొంటూ, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారాలు సాగించినా, సహేతుకరమైన కారణాలు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో సంచరించిన వారిపై టౌన్ న్యూసెన్సు చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతోపాటు, వారిని పోలీసు స్టేషనుకు తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించి, కౌన్సిలింగు నిర్వహిస్తున్నా మన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు రాత్రి గస్తీల్లోను, పెట్రోలింగు నిర్వహించడంలో మౌలికమైన మార్పులను చేపట్టి, ఈ– పహారాను అమలు చేస్తున్నారు. రాత్రి పెట్రోలింగు, గస్తీ విధులకు వెళ్ళే పోలీసు సిబ్బందికి సంబంధిత పోలీసు అధికారులు సమావేశమై, రాత్రి గస్తీలో నిర్వహించాల్సిన విధుల పట్ల వారికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయా బీటు పరిధిలోని ఆలయాలు, చర్చిలు, మసీదులు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాయింటు పుస్తకాలు గల ప్రాంతాలను తప్పనిసరిగా సందర్శించే విధంగా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా, ఆయా బీటు పరిధిలో నివసించే హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల కదలికలను గమనించాలని, ఆయా వివరాలను బీటు పుస్తకంలో నమోదు చేయాలని, అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించి, వారి వేలి ముద్రలను ఎం.ఎస్ సి.డి. పరికరంతో చెక్ చేయాలని, వారి నేర చరిత తెలిసిన తరువాతనే వారిని విడిచిపెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి గస్తీ, పెట్రోలింగు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ వెంట టార్చ్ లైట్స్, విజిల్స్, లారీలను తప్పనిసరిగా తీసుకొని వెళ్ళాలన్నారు. నేరాల నియంత్రణలో భాగం గా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పెట్రోలింగు తిరిగే వాహనాలను, బీటు పర్యవేక్షణ అధికారులను నిరంతరం రాత్రుళ్ళు అప్రమత్తం చేయాలని పోలీసు కంట్రోల్ రూం సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గస్తీ పోలీసులను ప్రతీ రోజూ ఈ– పహరాతో పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా, రాత్రి ఆకతాయిల ఆగడాలను కట్టడికి ప్రత్యేకంగా సిఐ స్థాయి అధికారిని ప్రతి రోజూ రాత్రి పెట్రోలింగు చేపట్టే విధంగా చర్యలు చేపట్టరన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు కారణాలు లేకుండా రాత్రి 11గంటల తరువాత సంచరించే వారిపై జిల్లా వ్యాప్తంగా 3,573 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# క్యాన్సర్‌తో బాధపడుతున్న బొంతులకోటికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



**బొబ్బిలి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** నవ్యాంధ్ర నిర్మాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా కింతలివానిపేట గ్రామంలో నిర్వహించారు. ఇక్కడకు విచ్చేసిన మా బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు బేబీ నాయన పర్యటనలో భాగంగా కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా బొంతలకోటి కొండలరావు కుటుంబానికి మనో ధైర్యం చెప్పి, ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఆర్థిక భరోసా అందిస్తాను అని మాట ఇవ్వడంతో, ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం బొంతలకోటి కొండలరావు కుటుంబానికి బేబీ నాయన ఆదేశాలతో మన బొబ్బిలి మండలం పట్టణ అధ్యక్షులు గౌరవ వాసిరెడ్డి సత్యనారాయణ మరియు దిబ్బగుడివలస ఎంపీటీసీ నాగరాజు 10 వేలు రూపాయల ను అందించారు. ప్రభుత్వ పరంగా అర్హత మేరకు రావలసిన అవకాశాన్ని కూడా అందించే విధంగా కృషి చేస్తానని భోరోసా ఇవ్వటం జరిగింది, తన కష్టాన్ని చూసి మానవతా దృక్పథంతో చెలించిపోయి మా జీవితానికి మనో ధైర్యం ఇవ్వటమే కాకుండా, ఆర్థిక భోరోసా అందించిన మానవతా వాది బేబీ నాయన కి, ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తున్నాను, ఈ కార్యక్రమంలో కింతలివానిపేట తెలుగుదేశం పార్టీ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనటం జరిగింది.

# ఎట్లాట ఆడుతున్నా 10 మంది అరెస్ట్



**లక్కవరపుకోట, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మండలం లోని తామరా పల్లి గ్రామ పోలి మేరలో చట్ట విరుద్ధంగా ఎట్లాట ఆడుతున్న 10 మంది యువకులను ముందస్తు సమాచారం మేరకు ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో వెళ్లి దాడి చేసి ఆదివారం పట్టు కొని వారి వద్ద నుంచి 42300 నగదును స్వాధీనం చేసుకున్నారు అలాగే 6 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేసి నట్టు ఎస్ ఐ తెలిపారు పేకాట పందాలు ఎట్లాట వంటివి చట్ట విరుద్ధం అని ఎటువంటి వంటి జూదం ఆటలు ఆడిన పట్టు బడితే శిక్ష తప్పదు అని ఎస్ ఐ జూదరులను హెచ్చరించారు ఈ సందర్భంగా గౌరీ నాయుడు తెలియజేశారు. గౌరీ నాయుడు సాహిత్య కృషికి జాతీయ స్థాయి గుర్తింపు లభించడం పట్ల రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సన్మానించిన సాహిత్య సంస్థల ప్రతినిధులకు, కార్యక్రమ నిర్వాహకులకు ఈ సందర్భంగా గౌరీనాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం సమాజం పట్ల నా బాధ్యతను మరింత పెంచిందని గౌరీ నాయుడు పేర్కొన్నారు.

# విజయోత్సవ ర్యాలీకి అధిక సంఖ్యలో తరలి రావాలి: రాంబాబు



**గరుగుబిల్లి, ఆగస్టు 10 ,మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం పరిధిలోని అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి పొందిన రైతులతో సోమవారం మూలిగూడ జంక్షన్ నుంచి కురుపాం మండల కేంద్రం వరకు ట్రాక్టర్లతో నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీకి సంతోషపురం పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంతోషిపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) కోరారు.కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధి పొందిన రైతులతో సోమవారం ఉదయం 10 గంటలకు మూలిగూడ జంక్షన్ నుంచి ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు.ఈ మేరకు సంతోషపురం పంచాయతీ పరిధిలోని పాత సంతోషపురం, ఖడ్గవలస, పిట్టలమెట్టతో పాటు ఆయా గ్రామాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) పేర్కొ న్నారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**బొబ్బిలి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** బొబ్బిలి బ్రహ్మకుమారీస్ రాజయోగ కేంద్రంలో రాఖీ( రక్షా బంధన్ ) పండుగను ఆదివారం ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంలో బి.కె. రాజేశ్వరి సిస్టర్స్ పరమాత్మ శివబాబా తరపున పవిత్ర పరమాత్మ రాఖీని బ్రహ్మకుమారీస్ కుటుంబ సభ్యులందరికీ కట్టారు.ఈ వేడుకలో బి.కె. కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాఖీ పండుగ సందేశం మరియు పరమశక్తి యొక్క ఆధ్యాత్మిక మర్మాన్ని అందరికీ తెలియజేశారు. పవిత్రత,వ్యసన ముక్తి పట్ల ప్రతిజ్ఞను బి.కె. రాజేశ్వరి సిస్టర్స్ నేతృత్వంలో అందరూ చేశారు.ఈ సందర్భంగా సోదరి రాజేశ్వరి రాఖీ యొక్క నిజమైన అర్థం కేవలం సహోదర ప్రేమ మాత్రమే కాక, ఆత్మీయ సంబంధాలను బలపరిచే పరమాత్మ స్మరణ అని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో పవిత్రతను అలవర్చుకోవాలని, చెడు అలవాట్ల నుండి విముక్తి పొంది ఆత్మశక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు, రాజయోగ అభ్యాసం లను నిర్వహించారు. విచ్చేసిన వారందరికీ పరమాత్మ ప్రసాదం మరియు ఆధ్యాత్మిక పుస్తకాలను పంపిణీ చేశారు.

# ప్రథమ చికిత్సపై రెడ్ క్రాస్ శిక్షణ



**చీపురుపల్లి ఆగస్టు 10 మేజర్ న్యూస్:** ప్రథమ చికిత్స పై అందరికి అవగాహన ఉండాలనే లక్ష్యంతో విజయనగరం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ కే.ఆర్.డి ప్రసాద్ రావు సహకారంతో నేత్రదానం, అవయవ దానం, ఫస్ట్ ఎయిడ్ కోర్సుల్లో శిక్షణ ప్రారంభించినట్టు మానవీయత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు తెలిపారు. నేత్రదానం అనగా కార్నియా సేకరణ చేయుట, అవయవ దానం చేయి సమయంలో చర్మం కొన్ని రకాల అవయవాలు సేకరించుటలో పూర్తిస్థాయి అనుభవం, శిక్షణ తీసుకున్న అభ్యర్థి ఆబోతుల రమణని ఇందుకోసం నియమించి చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ కోఆర్డినేటర్ బీవీ గోవిందరాజులు ఆధ్వర్యంలో సేవలందించనున్నారు. ఇకపై మరణానంతరం నేత్ర, కళ్ళు ృదానం చేయుటకు ఎవరైనా అంగీకరించిన గంటలోపే సేవలందించగలరని తెలిపారు. ఈ నేత్రదానం చేయుటకు కనీసం 6 గంటల లోపు తెలియపరచవలసి ఉంటుంది. నేత్రదానానికి వయసుతో నిమిత్తం లేదు. ఎవరైనా చేయవచ్చు. చనిపోయిన వెంటనే నేత్రాలు మూసివేయుట, ఫ్యాన్ ఆఫ్ చేయుట, కళ్ళపై తడి క్లాత్ ఉంచవలెను. అలాగే అవయవదాన విషయంలో కేవలం బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించుట జరుగుతుందని ఆయన తెలిపారు. బ్రెయిన్ డెడ్ అనే విషయాన్ని కనీసం ఐదుగురు డాక్టర్లు తో నిర్ధారణ కాపాడిన తర్వాత మాత్రమే ఈ అవయవాలు సేకరించడం జరుగుతుంది. ముఖ్యంగా గమనించవలసిన విషయం చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ కోఆర్డినేటర్ బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్, బేసిక్ ఫస్ట్ ఎయిడ్ తరగతులు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే కోర్సులు, అలాగే ప్రతి ఇంట్లో ఒక బేసిక్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ఉన్నట్లయితే గోల్డెన్ పీరియడ్లో మనలో ఒక ప్రాణాన్ని కాపాడ వచ్చాన్నారు. సేవలు, కోర్సుల కోసం ఈ క్రింది నెంబర్లను 8919264993, 9247818604, 9014327168 సంప్రదించి అందరూ సహకరించాలని కోరారు.

# నిర్మాణం సరే.. ప్రారంభోత్సవం ఎప్పుడో...?

## ఇది కొప్పెర్ల గురుకుల విద్యాలయ డార్మెంటరీ నిర్మాణ భవనాల పరిస్థితి



**పూసపాటిరేగ, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మండలంలోని కొప్పర్ల గురుకుల విద్యాలయాలకు వసతి గృహాల భవనాల పరిస్థితి వేధిస్తూనే ఉన్నది. గురుకుల విద్యాలయ వసతి భవనాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు పలు అవస్థలు పడుతూనే ఉన్నారు. దీనితో గత వైకాపా ప్రభుత్వ హయాంలో మైలాన్ పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులతో కోట్ల వ్యయంతో అప్పటి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మైలాన్ పరిశ్రమ ప్రతినిధులతో కలిసి భవన నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భవనాలు నిర్మాణాలు పూర్తయి ఆరు నెలల కావస్తున్న పూర్తయిన భవనాలను ప్రారంభోత్సవాలు మాత్రం లేకపోవడంతో విద్యార్థులు శిథిలావస్థ భవనాల్లోనే కాలక్షేపం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనితో శిథిలావస్థలో ఉంటున్న విద్యార్థులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బితుకు వెతుకు మంటూ కాలం వెలదీస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనైనా నూతన భవనాలు ప్రారంభోత్సవానికి నోచుకుంటాయని భావించినప్పటికీ భవన నిర్మాణాలు ప్రారంభానికి నోచుకోక దిష్టిబొమ్మలుగా మారడంతో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి నూతన భవనాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

# తాగేందుకు డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో భార్యతో గొడవపడి మృతి చెందిన భర్త



**భోగాపురం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మద్యానికి బానిసైన భర్త మృతి చెందిన సంఘటన భోగాపురం మండలం ముక్కాం గ్రామంలో చోటుచేసుకుంది. గనగళ్ల రామచంద్ర (28) వృత్తిపరంగా మత్స్య వేటకు వెళ్లేవాడు. గత కొంతకాలంగా వేట విరమించుకొని ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య ఎల్మాజీ పిల్లలు ఉన్నారు. ఇటీవల మద్యానికి బానిసైన రామచంద్ర ఎప్పటికప్పుడు భార్యతో గొడవపడి డబ్బులు అడిగేవాడు. శనివారం ఇదే పరిస్థితి రావడంతో డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో శనివారం రాత్రి ఇంట్లో ఫ్యాన్ కి ఉరివేసుకున్నాడు. గమనించిన బంధువులు ఈయనను సమీప ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య ఎల్మాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సూర్యకుమారి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**లక్కవరపుకోట, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** మండలం లోని ఎస్ కోట విశాఖపట్నం ప్రధాన రహ దారి పై తేదీ 19/7/25 న కొత్త వలస నుంచి వస్తున్నా పాసింజర్ ఆటో రంగా రాయ పురం చౌదరి రైస్ మిల్ దగ్గర లొ తన ద్విచక్ర వాహనం తో డి కొన్న రోడ్డు ప్రమాదం లో గాయ పడిన బొబ్బర వెంకటేష్ (24) అనే వ్యక్తి శనివారం రాత్రి 10:55 నిమిషాలకు విశాఖపట్నం కె జి ఎచ్ లో చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు ఎస్ ఐ న వీన్ పడాల్ తెలిపారు ఈయన ది చిన మన్ని పాలెం గ్రామం కొత్త వలస మండలం గా ఎస్ ఐ పేర్కొన్నారు సవ పంచాణామ చేసి బాడీ ని కుటుంబ సభ్యులుకు అప్ప గించి నట్టు ఎస్ ఐ తెలిపారు

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో పాల్గొనటం మనందరి భాద్యత



**పద్మనాభం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో,ఆంధ్ర రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ పిలుపు మేరకు హర్ ఘర్ అభియాన్ లో పాల్గొందాం-దేశ సమైక్యతను చాటుదాం అంటూ పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షురాలు తమటపు నాగమణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమిలి నియోజకవర్గం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇన్చార్జ్ శ్రీరంగం దానేష్ మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం ఈనెల 10 నుంచి 12 వరకు యువత మహిళలతో మండలాల్లో తిరంగా యాత్రలు నిర్వహించాలని,13 నుంచి 14 వరకు గ్రామాల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఏర్పాటు చేయాలని తెలిపారు.అలాగే ఈనెల 12 నుంచి 14 వరకు స్వాతంత్ర్య పోరాట స్మారక చిహ్నాలు,యుద్ధ స్మారక చిహ్నాలను శుభ్రపరిచి పూలతో నివాళులు అర్పించాలని,ఈనెల 14న విభజన విభిషిక్ స్మృతి దివస్ లో భాగంగా మౌన ర్యాలీలు, ఫోటో ప్రదర్శన,హాల్ మీటింగ్స్ నిర్వహించాలని ఆయన తెలిపారు.చివరగా ఈనెల 15న స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై కార్యాలయాల పై జాతీయ జెండా ఎగరవేయాలని ,రాష్ట్ర పార్టీ అధ్యక్షుని ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని శ్రీరంగం దానేష్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు కైలాస్ రెడ్డి,ఆనందపురం మండల బిజెపి పార్టీ ఇంచార్జ్ చక్రవర్తి,పద్మనాభం మండల ప్రధాన కార్యదర్శులు సిరిపురపు వెంకట్రావు,కలగర్ల పేర్రాజు,ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు,పాలూరి కృష్ణారావు,కళింగపట్నప అప్పన్న,మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు,యువ మోర్చా, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జొన్నాడ గౌరీ అప్పారావు,కడితి ఈశ్వరరావు,యువ మోర్చా కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి, వివిధ గ్రామాల బిజెపి నాయకులు పోలపర్తి పైడిరాజు,సిరికి నాయుడు,నాలి బాలాజీ,లగుడు సన్యాసినాయుడు,లోకవరపు ముత్యాల నాయుడు,లోకవరపు నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ వారోత్సవాలు



**మునగపాక, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్య అతిథులు ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్, రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కర్రి సాయికృష్ణ పాల్గొన్నారు మండల అధ్యక్షులు పెంటకోట విజయ్ అధ్యక్షతన గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ ఈనెల పది నుంచి 15 తారీకు వరకు అన్నదాత వారోత్సవాలు జరపాలని, అన్నారు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ గా మునపాక చెందిన కాండ్రేగుల భాగ్యరాజ్, వెంకటాపురం కడియం అనురాధ నియమించారు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగులపల్లి బ్యాంక్ చైర్మన్‌గా ఎల్లపు భాస్కర్



**మునగపాక, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** నాగులపల్లి సహకార సంఘానికి చైర్ పర్సన్ గా ఎల్లపు వెంకట భాస్కరరావు ఒంపోలు పేట గ్రామానికి చెందిన కొంతం జగదీశ్వరరావు,, వెంకటాపురం గ్రామానికి చెందిన సుందరపు శ్రీనివాసరావును పర్సన్స్ గా నియామకం చేస్తూ ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 669 తేదీ 10.08.2025 నియమించినట్లు సీఈవో మల్ల చంద్ర స్వామి నాయుడు తెలిపారు,మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చైర్ పర్సన్ గా విల్లూరి నూక నరసింహారావు, చూచుకొండ ప్రాథమిక సహకార సంఘానికి పెంటకోట నరసింగ రావు నియమించి వీరి నియామకం తేదీ 30.01.2026 వరకు లేదా ఎన్నికలు జరుగు వరకు ఉండినని సదర్ జీవోలో తెలిపినట్లుగా మునగపాక సీఈఓ ఆడారి కృష్ణ తెలిపారు.

## గిరిజనాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అరకులోయ, ఆగస్టు 10,మేజర్‌న్యూస్:** అమాయక గిరిజనుల అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి,గిరిజన సహకార సంస్థ (జిసిసి)చైర్మన్,అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కిడారి.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసులను ఆర్థికంగా అభివృద్ధి చేసే సత్తా ఉన్న నేత చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. గిరిజనులను అభివృద్ధి చేసే సత్తా మరే నాయకులకు లేదని ఆయన స్పష్టం చేసారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాకతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయని ఆయన చెప్పారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ పండుగను విజయవంతం చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు,గిరిజన ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, ప్రజా సంఘాల నాయకులు, గిరిజనులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అని చెప్పారు.జీవో నెంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ జీవో తెచ్చేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని,ఆదివాసులకు చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం గిరిజన ప్రాంతంలో గిరిజనులకే శతశాతం ఉద్యోగాలు లభిస్తాయని ఆయన చెప్పారు.గిరిజన రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశలో భాగంగా లక్ష ఎకరాల్లో కాఫీ పంట సాగు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు.నివాస గృహాలు లేని గిరిజనులు తమ కుటుంబ సభ్యులతో తలదాచుకునేందుకు 54 వేల ఇల్లులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు. పాడేరు మోదమాంబ తల్లి ఆలయ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని మాజీ మంత్రి, జీసిసి చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ తెలిపారు.విలేకరుల సమావేశంలో అరకులోయ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి, బాకూరు పంచాయతీ సర్పంచ్ వెంకటరమణ రాజు,పాడేరు డివిజన్ టిడిపి సీనియర్ యువ నేత,దారేల పంచాయతీ సర్పంచ్ పాంగి. పాండురంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రపల్లిలో మాధవన్ జన్మదిన వేడుకలు



**మునగపాక, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదిన సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు సూచన మేరకు మండల బిజెపిఅధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు అధ్యక్షతన వాడ్రాపల్లి గ్రామం లో మల్ల మల్లయ్య నాయుడు ఆధ్వర్యంలో పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేశారు చిన్న పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు తదుపరి కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో బొడ్డేడ నాగేశ్వరావు,రాజాన సన్యాసినాయుడు,ఇందల సన్యాసి నాయుడు,జేవిఎస్ రాజు రాజబాబు,బొడ్డేడ భాస్కరరావు ఎల్లపు రాజేశ్వరరావు మద్దాల వెంకట్ వేగి అప్పలనాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఏర్పాటు





**దేవరాపల్లి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా 18 మహాసభ దేవరాపల్లి మండల కేంద్రంలోని కైరలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లాలోని వివిధ మండలాల నుండి 52 మంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులు రెడ్డి, కె. శేషగిరిరావు మహాసభ కు రాష్ట్ర పరిశీలకులుగా హాజరయ్యారు. జిల్లాలో జరుగుతున్న పర్యావరణం విధ్వంసాన్ని ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లాలో సైంటిఫిక్ టెంపర్ పెంచడం కోసం సైన్స్ మ్యాజిక్ షో ద్వారా సైన్స్ ప్రయోగాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని మహాసభ మరో తీర్మానాన్ని ఆమోదించింది. రాబోయే రెండేళ్లకు నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. గౌరవాధ్యక్షులుగా ఎం. కె దినేష్ (దేవరాపల్లి) కె.త్రిమూర్తులు అధ్యక్షులుగా ఎం.ఎస్.వి. ఎస్.పి.వర్మ ప్రధాన కార్యదర్శిగా కె. వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా బి.వి.ఎస్.వేణు బి.ఎస్.రామ్ కుమార్ ప్రకాష్, కార్యదర్శులుగా టి.నాగచంద్ర (వి. మాడుగుల) ఎం. వెంకట అప్పారావు, కె.రాంబాబు (దేవరాపల్లి) కోశాధికారిగా బి. ఉమామహేశ్వరరావు మరో ఏడుగురుతో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నికయింది.

## పివిఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**పాయకరావుపేట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జన్మదినం పురస్కరించుకొని పాయకరావుపేటలో బిజెపి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి రత్న భరత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్,పట్టణ అధ్యక్షులు కువ్వల కుమార్,వేముల రమణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిసమావేశంలో " కూటమి నేతల అడ్రస్ ఎక్కడ "

- ప్రపంచ ఆదివాసీల దినోత్సవానికి ఆహ్వానించని దేశం పార్టీ.
- పాతపట్నం నియోజకవర్గంలో కూటమి ఐక్యతారాగం ఎండమావేనా ?
- కూటమి కోటకు బీటలు తప్పవా.!



సిరిపురం తేజేశ్వరరావు
జిల్లా బీజేపీ అధ్యక్షులు



కొరికాన భావానీ
జనసేన నాయకురాలు పాతపట్నం



కలమట వెంకటరమణ
జిల్లా దేశం పార్టీ అధ్యక్షులు

**కొత్తూరు, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ కేంద్రం లో నిర్వహించిన ప్రపంచ ఆది వాసీ దినోత్సవానికి కూటమి భాగస్వామ్య పార్టీలు భారతీయ జనతా పార్టీ, జనసేన నేతలకు దేశం పార్టీ ఆహ్వానం కరువైంది. ఈ రెండు పార్టీలను ప్రక్కకు పెడితే పాతపట్నం నియోజకవర్గ నివాసి మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ను ఆదివాసీ దినోత్సవం కు పిలువలేదంటే పాతపట్నం నియోజకవర్గం లో కూటమి పార్టీల్లో ఐక్యత ఎలా ఉందో అర్థమౌతోంది.ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కార్యాలయం ఎదురుగా,భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, పాతపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ సిరిపురం తేజేశ్వరరావు నివాసం ఉంటున్నారు.వీరిద్దరి నివాసాలకు మధ్య ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. పోనీ ఆహ్వానం మరచి పోయారంటే కూతవేటు దూరం లో ఉన్న సిరిపురం ఎలా మరచి పోతారని బీజేపీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.ప్రభుత్వ కార్యక్రమాలకు, కేంద్ర రాష్ట్ర మంత్రులు పర్యటన లు, అధికార కార్యక్రమాలు, నియోజకవర్గం పరిధిలో గల కోపరేటివ్ సొసైటీలు , మార్కెట్ కమిటీ ల పాలకవర్గ కమిటీలు నియామకం లో కూటమి పార్టీలతో చర్చించ కుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం పై బిజెపి కేంద్ర, మరియు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని సిరిపురం తెజేశ్వరరావు తెలియ జేశారు.కూటమి పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం వ్యతిరేకిస్తే దేశం వ్యవహార శైలి పై పిర్యాదు తప్పదన్నారు. ఒఽ.ఇదిలా ఉండగా జనసేన పరిస్థితి కూడ అలావుంది. సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ సతీమణి భవానీ నియోజకవర్గం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలపై పోరాటం, హిరమండలం , యల్ యన్ పేట మండలాల్లో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీళ్లు సరఫరా వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.గతంలో జనసేన పార్టీ బేనర్లు, కటౌట్లు చించి వేత పై దేశం పార్టీ పై జనసేన అధినేత, డెప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. మళ్ళీ దేశం వ్యవహార శైలి పై మళ్ళీ జనసేన అధిష్టానం దృష్టి కి తీసుకొని వెళ్తామని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నారు. కూటమి భాగస్వామ్య పార్టీ లు బీజేపీ, జనసేన పార్టీ లు పరిస్థితి ప్రక్కన పెడితే దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ను మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిధి గా హాజరైన సమావేశానికి ఆహ్వానించక పోవడం పై కలమట వర్గీయులు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్లాలని భావిస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరైన సమావేశం లో కూటమి నేతలు కన్పించలేదు.ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు కూటమి ధర్మం పాటించాలన్న నిబంధన దేశం నేతలకు తెలియదా లేక, కావాలనే కూటమి ధర్మం విస్మరిస్తున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి.జిల్లా మంత్రి ఈ విషయం పరిశీలించాలన్న డిమాండ్ ఒక ప్రక్క వినిపిస్తోంది. తెలుగుదేశం అధిష్టానం ఈ విషయం పై దృష్టి సారించాలన్న వాదన వినిపిస్తోంది. ఏది ఏమైనా పాతపట్నం నియోజకవర్గం కూటమి కి బీటలు వారుతున్నాయన్న అనుమానాలుసర్వత్రా వ్యక్తమౌతున్నాయి.

## విద్యారంగ పరిరక్షణే యుటిఎఫ్ ధ్యేయం

### ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**పలాస, ఆగష్టు 10, మేజర్‌న్యూస్:** విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి చిత్తశుద్ధిగా యుటిఎఫ్ పనిచేస్తుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కంచరాన.రమేష్ అన్నారు.ఆదివారం పలాస మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని,ఇప్పటివరకు ఉపాధ్యాయులు సాధించుకున్న హక్కులు, రాయితీలను నిలబెట్టుకునేందుకు సైతం పోరాటం చేయాలన్నారు. ముందుగా యుటిఎఫ్ పతాకావిష్కరణ పలాస మండల శాఖ గౌరవాధ్యక్షులు కె.ప్రసాద్ రావు ఎగురవేశారు.అనంతరం యుటిఎఫ్ జిల్లా ఎకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్ వెంకటాచలం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పాటుపడాలని తాము పనిచేసే పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ,టి అప్పారావు,ఎం సంతోష్,వజ్రపు కొత్తూరు మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ ధర్మారావు, కంచరాన జయరాం,యూటీ ఎఫ్ నాయకులు కె రవీంద్ర,కెవిఎస్ ప్రసాదరావు,డి శరత్, మన్మధరావు,తుంగాన తిరుపతిరావు,ఢిల్లేశ్వరరావు,పి నాగేశ్వరరావు,ఎం శ్రీనివాసరావు,జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా గ్రామీణ రహదారులు



**ఎల్ ఎన్ పేట, ఆగష్టు 10, మేజర్‌న్యూస్:** ఎల్ ఎన్ పేట మండలం బొత్తాడసింగి, ఎఫ్ డి పేట, సరదాం, కొమ్మువలస, గొట్టిపల్లి గ్రామానికి వెళ్లే రహదారులు చాలా అధ్వానంగా ఉన్నాయి. రహదారులు రాళ్లు తేలి పెద్ద పెద్ద గుంతలుగా మారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం హయాం నుంచే ఎన్నో ఫిర్యాదులు చేసినప్పటికీ నేటికీ రహదారి పరిష్కారం అయ్యే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. విద్యార్థులు కళాశాలకు,పాఠశాలకు సైకిళ్లు పై వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తోంది అని విద్యార్థులు వాపోతున్నారు, అలాగే అలికాం- బత్తిలి రోడ్డు కోవిలాం జంక్షన్ వద్ద ఏర్పడిన గుంతల వలన తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు కలుగజేసుకొని రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు.

# పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

### తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి బాలసదనంలో పిల్లలకు దుస్తులు పంపిణీ



**పలాస, ఆగష్టు 10, మేజర్‌న్యూస్:** పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని తెలుగు దేశం పార్టీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకన్న చౌదరి కోరారు.కాశీబుగ్గ బాల సదనంలో పవన్ పుత్ర స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో ఆదివారం పిల్లలకు వెంకన్న చౌదరి చేతులమీదుగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.పేద విద్యార్థులకు ప్రతీ ఒక్కరు ఇటువంటి సహాయ సహకారాలు అందించాలని కోరారు.పవన పుత్ర స్వచ్ఛంద సంస్థ పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు,బడ్డ నాగరాజు,సవర రాంబాబు,టంకాల రవిశంకర్ గుప్తా,కొరికాన శంకర్,ఎం నరేంద్ర (చిన్ని) సప్ప నవీన్,ధర్మపురి అనిల్ శర్మ తో పాటు పవన పుత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు జన్మదిన వేడుకలు



**పాయకరావుపేట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు పుట్టినరోజు వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,వరహాలు బాబు అభిమానులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయన చేత కేక్ కట్ చేయించి,పూల దండలు శాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాళ్ళ వరహాలు బాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్మ,పెదిరెడ్డి చిట్టిబాబు,గొర్లె రాజబాబు,చిక్కాల శ్రీను,మజ్జూరి నారాయణరావు,పెదిరెడ్డి శ్రీను,చిక్కాల దొర,యాళ్ళ సన్న బాబు,మల్లపురెడ్డి రమాకుమారి,ఆచంట దొర,గొల్లపల్లి నాగు,పెంకె గోవిందు,గొంతిన చలం,నారపురెడ్డి పద్మావతి,ముంజులూరి దుర్గాప్రసాద్,ఆది రాజన్,గోళ్ల వెంకటేశ్వరరావు,చిరుకూరి పేర్రాజు,కలిగట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నునపర్తి గ్రామంలో అండర్-16 బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ రెడ్డి గణేష్





**నునపర్తి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా అండర్-16 బాల్ బ్యాడ్మింటన్ బాలబాలికల టోర్నమెంట్ కం సెలక్షన్స్‌ను నునపర్తి గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. క్లబ్ చైర్మన్ శ్రీ ఆర్.వి.వి. నగేష్ గారి చేతుల మీదుగా శనివారం ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సెలక్షన్ టోర్నమెంట్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాల నుండి సుమారు 150 మంది బాలబాలికలు పాల్గొన్నారు. వీరిలో విశాఖ జిల్లా జట్టుకు 10 మంది బాలురు, 10 మంది బాలికలను ఎంపిక చేయనున్నారు. అదేవిధంగా సీనియర్స్ విభాగంలో స్త్రీ, పురుషుల జట్లను కూడా ఎంపిక చేయనున్నట్లు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ ఆర్.వి.వి. నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపూడి శంకర్రావు, జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎం. అచ్చం నాయుడు, కార్యవర్గ సభ్యులు డి.ఎ.వి.ఎన్. రాజు, డి. ఆదినారాయణ, సెలక్షన్ కమిటీ కన్వీనర్ వీర ప్రజ్ఞ నాయక్, రైల్వే ప్రసాద్, శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ ప్రతినిధులు మాస వరపు అప్పారావు, గారపాటి అప్పలరాజు, రెడ్డి దేముడు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సర్దుబాటు



**రావికమతం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** సచివాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇతర సచివాలయాల ఉద్యోగులతో సర్దుబాటు చేశామని ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆదివారం తెలిపారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సచివాలయాల ఉద్యోగుల బదిలీల్లో మండలంలో 5 సచివాలయలకు వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీకాక ఆయా గ్రామస్తులు వివిధ సంక్షేమ పథకాలు దరఖాస్తులు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు ఇతర సచివాలయాల నుంచి ఉద్యోగులను ఖాళీగా ఉన్న సచివాలయాలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఖాళీగా ఉన్న టి. అర్జాపురం సచివాలయనకి పి.నగేష్ కు అదనపు బాధ్యతలు అప్పగించమన్నారు. అలాగే టి. అర్జాపురం 2 కు కే. ప్రవీణ్ కు, మేడివాడ సచివాలయానికి ఏం. సంతోష్ కు గుడ్డిప సచివాలయానికి ఎన్ శివ కు, చిన పాచిల సచివాలనికి ఎస్. నూకరాజు కు అదనపు బాధ్యతలు అప్పగించామని ఆయన తెలిపారు.

## కొండకర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా గొంతిన భక్తి సాయిరాం నియామకం



**అచ్యుతాపురం, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** అచ్యుతాపురం మండలం కొండకర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా బిజెపి నేత గొంతిన భక్తి సాయిరాం నియమితులయ్యారు. ఈ ఎన్నిక కూటమి పార్టీల మధ్య ఏకగ్రీవంగా నిర్వహించి, ఆయనను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ప్రకటనలో కష్టపడి పనిచేసిన నాయకులకు మంచి గుర్తింపు అందించడం ఆనందదాయకం అని తెలిపారు.

## ఘనంగా గొల్లపల్లి నాగు పుట్టినరోజు వేడుకలు



**పాయకరావుపేట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట మండల యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్మ,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,మజ్జూరి నారాయణరావు,ఆచంట దొర,పడాలకోటి, కలిగట్ల శ్రీను,గొంతిన చలం,గొంతిన అనిల్, ఆది రాజన్,నారపురెడ్డి పద్మావతి,మల్లిపెద్ది సతీష్, తదితరులు గొల్లపల్లి నాగుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బయ్యవరం జాతీయరోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కశింకోట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవరం ఆర్చ్ వద్ద మినీ వెన్ కొట్టిన ప్రమాదంలో మహిళా మృతి చెందిందని సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12:30 సమయంలో మినీ వ్యాన్, ఈచర్ వ్యాన్ డ్రైవర్లు అతివేగంగా ఒకరికొకరు నిర్లక్ష్యంగా వాహనాలను నడుపడంతో మినీ వ్యాన్ డ్రైవర్ మోటార్ సైకిల్ బలంగా ఢీకొట్టడంతో సిగిరెడ్డి సత్యవతి (51) అక్కడికక్కడే మృతిచెందగా ఆమె భర్త సిగిరెడ్డి వెంకటరమణ తీవ్రంగా గాయపడినతో అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారని తెలిపారు. సత్యవతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని చెప్పారు.

## జల హారతి ఇచ్చి తాండవ ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన స్పీకర్, హోం మంత్రి

### గత ప్రభుత్వం తాండవ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది: హోం మంత్రి అనిత



**నర్సీపట్నం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** అనకాపల్లిజిల్లా లోని మేజర్ ప్రాజెక్టు తాండవ రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "నర్సీపట్నం, పాయకరావుపేట, కాకినాడ జిల్లా ప్రాంతాలకు తాండవ ప్రాజెక్టు ద్వారా పంటలకు నీరు అందుతుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో తాండవను నిర్లక్ష్యం చేశారు. 7 లక్షల రూపాయలతో గేట్లు మరమ్మత్తు చేయలేకపోయారని విమర్శించారు. ఈసారి వర్షపు నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. తాండవ జలాశయం ద్వారా సుమారు 51,465 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఇందులో అనకాపల్లి జిల్లాలో 32,689 ఎకరాలకు, కాకినాడ జిల్లాలో 18,776 ఎకరాలకు నీరు సరఫరా అవుతుందన్నారు. హోం శాఖ మంత్రి అనిత ద్వారా రూ. 2.10 కోట్ల విపత్తు నివారణ నిధితో 18 అభివృద్ధి పనులు చేపట్టారని, అదనంగా రూ.4.20 కోట్లతో 57 పనులు మంజూరై, ఇప్పటివరకు 30 పనులు పూర్తయ్యాయన్నారు. ఆయకట్టుకు 60 రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, గత ఏడాది పలు పనులతో మొత్తం రూ. 8 కోట్ల వ్యయంతో తాండవ ప్రాజెక్టు అభివృద్ధి జరిగిందన్నారు. తాండవ జలాశయం పూర్తి సామర్థ్యం 4.96 టీఎంసీ కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 2.92 టీఎంసీ ఉంది. కాబట్టి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. నాతవరం నుండి తాండవ జలాశయం వరకు సుమారు రూ.8 కోట్లతో రోడ్లు భవనాల శాఖ ద్వారా త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతాం" అని అన్నారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, తాండవ ఆయకట్టుపై వేలాది మంది రైతులు ఆధారపడ్డారని, తాండవ రిజర్వాయర్ నీటివిడుదల కార్యక్రమంలో పాల్గొనడం నాకు అదృష్టమన్నారు. గత ప్రభుత్వంలో తాండవ రిజర్వాయర్‌ను పట్టించుకోలేదని, గేట్ల మరమ్మతులు కూడా చేయలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రిజర్వాయర్ గేట్లను మరమ్మతు చేశారని, ఈ రిజర్వాయర్ ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల రైతులు దీనిపై ఆధారపడ్డారని, రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. బుడమేరు గట్టులు మరమ్మత్తు చేయకపోవడం వల్లే వరదలు వచ్చాయి" అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, నాతవరం మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకట రమణ, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

- కొత్తూరు మండలం నివగాం వద్ద చెరువులు తలపిస్తున్న రోడ్డు
- కాలువలు నిర్మాణం చేపట్టినా మళ్ళీ మొదటికి వచ్చిన సమస్య





**కొత్తూరు, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం నివగాం యస్ సి వీధి దగ్గర హడ్డుబంగి –పాలకొండ ఆర్ అండ్ బి రహదారి పై ఏర్పడిన పెద్ద పెద్ద గోతులల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి.గత ఆరేడు సంవత్సరాలు నుండి ప్రజలు తీవ్ర ఇక్కట్లు గురఔతున్న ఆర్గ అండ్తం బి అధికారులు పట్టించుకోవడం లేదు. ఆర్ అండ్ బి అధికార్లు నిర్లక్ష్యానికి ప్రజలు బలైపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఆరేడేళ్ల క్రిందట ఏర్పడిన సమస్య పరిష్కరించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు 38లక్షలు రూపాయలు మంజూరు చేయించారు. ఈ నిధులతో మురుగు కాలువలు, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంది. కాలువలు నిర్మాణం పూర్తి చేశారు. కానీ కాలువలు మీద పలకలు వేసిన దాఖలాలు కన్పించడం లేదు. మొదట్లో ఏర్పడిన గోతులను తాత్కాలికంగా పూడ్చివేశారు. ఈ గోతులకు కొద్ది దూరంలో మళ్ళీ భారీ గుంతలు ఏర్పడ్డాయి. పనులు చేపట్టడం ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల తెలుగుదేశం పార్టీ లో వర్గ పోరాటలకు, తగాదాలకు మండల రాజకీయ నేతలు సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం వలన ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు.ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు గా వ్యవహారిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు పలు సార్లు ఈ రోడ్డు గుండా ఆయన స్వగ్రామానికి వెళ్తున్న సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయం పై ఆర్ అండ్ బి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాగర్ తో సంప్రదించగా కాలువలు నిర్మాణం చేపట్టడం జరిగిందని వాటిపై పలకలు వేసి నీరు విడిచి పెట్టాలని గ్రామస్తులు కోరారని, త్వరలో పలకలు వేస్తామన్నారు. కొత్తగా ఏర్పడిన గోతులు వద్ద సిసి రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. త్వరగా సిసి రోడ్డు పనులు చేపడతామని సమాధానం ఇచ్చారు.

## అభివృద్ధి పనులు చేయించిన మాజీ సర్పంచ్



**సారవకోట, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం మదనాపురం పంచాయతీ మదనాపురం గ్రామంలో చివరి వీధి వద్ద మాజీ సర్పంచ్ కోనారిసింహాచలం సుమారుగా రెండు లక్షల రూపాయలు వరకు తన సొంత ఖర్చులు తో 20 మీటర్ల పొడవు నాలుగ డుగులు వెడల్పుతో చేసే రోడ్డు నిర్మాణ పనులు మరియు రోడ్డుకు ఇరువైపులా కూర్చోవడానికి ఖానాలు డ్రైనేజ్ పై సిమెంటు ప్లేట్లు వంటి పనులు చేయించి గ్రామఅభివృద్ధికి తన వంతు చేసి పెట్టారు ఈ పనులు చేయించడం వలన ఆ వీధికి రహదారి మోక్షం లభించింది వీరే ప్రజలు ఈయన పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ప్రతీ "రక్తదాతకు" పాదాభివందనం

### శాసనసభ్యులు గొండు. శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ప్రతీ "రక్తదాతకు" పాదాభివందనమని, రక్తదాతలే నిజమైన సేవకులని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ ఆదివారం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పెద్దమార్కెట్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని, మార్కెట్ మర్చెంట్స్ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్, రీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా శాసనసభ్యులు గొండు. శంకర్ పాల్గొని, శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ భగవంతుడు జన్మనిస్తే, అనివార్యకారణాలలో వైద్యులు ప్రాణంపోసి పునర్జన్మనిస్తారని, అందులో రక్తదాతల సహకారంతో ప్రాణాలు నిలుపుతున్నారన్నారు. ప్రతీ ఏటా మార్కెట్ మర్చెంట్స్ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్, రీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యుల బృందం మహోత్తర కార్యక్రమానికి శ్రీకారంచుడుతున్నారని, అధ్యక్షులు కోరాడ హరగోపాల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. నేను కూడా రక్తదాతగా అనేక సార్లు రక్తదానం చేశానని, యువత ముందుకు వచ్చి రక్తదానం చెయ్యాలని పిలుపునిచ్చారు. మన ఇంటిలో జరిగే కొన్ని వేడుకలలో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తూ సామాజిక బాధ్యతలో ముందుండాలని ఆకాంక్షించారు. వాతావరణ మార్పుల దృష్ట్యా రక్తకొరత వస్తుందన్నారు, అటువంటి తరుణంలో ఈ రోజు రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, ఎంతో మంది ప్రాణాలు కాపాడటంతోపాటు, రక్తకొరతలేని శ్రీకాకుళంలో బాగమయ్యారన్నారు. అనంతరం రక్తదాతలకు జ్ఞాపికను, ప్రశంసాపత్రాన్ని అందించి, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మర్చెంట్స్ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్, రీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యుల బృందం, రక్తదాతలు, ప్రముఖులు, వక్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు, నగర అధికార బృందం, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని పరి రక్షించండి

### యు టి యఫ్ ఆవిర్భావ దినోత్సవంలో యు టి యఫ్ నేతలు విజ్ఞప్తి



**కొత్తూరు, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యారంగాన్ని పరి రక్షించు కోవాలని యు టి యఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశ రావు పిలుపు నిచ్చారు. మండలంలోని మెట్టూరు జడ్ పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఐక్య ఉపాధ్యాయ టీచర్స్ పెడరేషన్ (యు టి యఫ్ )52వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. యు టి యఫ్ పథాకాన్ని యు టి యఫ్ నేత కొండలరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020 అమల్లోనికి వచ్చిన తర్వాత వెంటనే ఈ విద్యా కమిషన్ అమల్లోనికి వచ్చిన రాష్ట్రల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన ఉందని ,తమిళనాడు కేరళ వంటి రాష్ట్రాలు అందరికీ చదువు కొనే అవకాశం,ప్రశ్నించే తత్త్వం,శాస్త్రీయ దృక్పథం బలహీన పరిచే విద్యా విధానం మాకొద్దు అని తెగేసి చెబుతున్నాయని అన్నారు కానీ మన రాష్ట్రంలో ప్రభుత్వాలు పాలకులు విద్యా రంగ సంస్కరణ లు వేగంగా అమలు చేస్తున్నారని దీని పర్యావసానంగా 12, 572 ఏ కోపాధ్యా పాఠశాలలు మారిపోయాయని అన్నారు.ఐదు వేల పౌండేషన్ పాఠశాలలో ఒకే ఉపాధ్యాయుడిచే బోధన జరుగుతోందని ,అంటే 20 వేల పాఠశాలలో ఏకోపాధ్యాయుడి చే బోధన్ జరుగుతుంది అన్నారు.అందువల్ల నాన్యమైన విద్య అందడం లేదన్నారు.యు టి యఫ్ నేతలు వి మధు, ఏ శోభన్ బాబు,వీరభద్రయ్య, లక్ష్మీనారాయణ,దినేష్, యం ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యునికి ఘన సన్మానం



**టెక్కలి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా ఎంపికైన టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి నరసింగరావుకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో పౌర సన్మానం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ తిలక్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆనందరావు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జర్జాన రాంజీ,జనసేన నాయకులు అట్టాడ శ్రీధర్, డ్రగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగమ్,విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రోనంకి రామచంద్రరావు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డి వి వివేకానంద లతోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులు హాజరై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగరావు జర్నలిస్టు సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో నర్సింగరావుకు చోటు దక్కడం టెక్కలి ప్రాంతానికి గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా సందర్భంగా టెక్కలి ప్రెస్ క్లబ్ కార్యదర్శి నర్సిపురం శేఖర్ ట్రెజరర్ కూన రమేష్,పోలాకి తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర రావు. తదితరులు ముఖ్య అతిథులకు దృశ్యాలను కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టెక్కలి ప్రెస్ క్లబ్ కు చెందిన ప్రింట్అండ్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పద్మలోచన్ సీనియర్ పాత్రికేయులు సంపత్ రావు విశ్వనాథం,రాజేష్, రామారావు,ప్రవీణ్,భాస్కర్, హరి,ఉదయ్ కుమార్,లక్ష్మీనారాయణ,హరి,ఈశ్వర్, ఆర్ రఘురాం, సత్తారు రాజశేఖర్,జగదీష్,చంద్ర, రాంబాబు,వెంకటేష, దుప్పల శ్రీనివాసరావుతో పాటు పలువురు జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జన్మదిన వేడుక

### అనాథాశ్రమంలో సేవా కార్యక్రమం



**అచ్యుతాపురం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా మునగపాక మండలంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు సూచన మేరకు, మండల అధ్యక్షుడు మల్ల కాశేశ్వరరావు ఆధ్వర్యంలో ఉమ్మలాడ గ్రామ శాఖ అధ్యక్షుడు మొల్లేటి జగదీష్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కొండకర్లలోని ఇచ్ఛా ఫౌండేషన్ అనాథాశ్రమంలో పిల్లలతో కేక్ కటింగ్ చేసి, భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి అసెంబ్లీ కన్వీనర్ రాజన్న సన్యాసినాయుడు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భాస్కరరావు, మునగపాక మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాండ్రేగుల గణేష్, మండల కార్యదర్శి పల్లి జ్యోతిష్య, ఎల్లపు రాజేశ్వర్‌రావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ దిమ్మలు నేలమట్టం

### సాంప్రదాయ ఆయుధాలతో ఆదివాసుల ర్యాలీ

### జీవో 51 రద్దుకు గిరిజన నేతల డిమాండ్



**అరకులోయ, ఆగస్టు10, మేజర్‌న్యూస్:** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ దిమ్మలను ఆదివాసులు ఆదివారం నేలమట్టం చేశారు. గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే తరిమి తరిమి కొడతామని హెచ్చరించిన ఆదివాసులు సాంప్రదాయ ఆయుధాలతో దిమ్మలను పడగొట్టారు. మండలంలోని లోతేరు, ఇరగాయి పంచాయతీలకు చెందిన వందలాదిమంది గిరిజనులు గొడ్డళ్లు,గునపాలు,సుత్తిల వంటి సాంప్రదాయ ఆయుధాలను చేత పట్టుకొని ఊరేగింపుగా వచ్చి బడా కంపెనీలకు చెందిన దిమ్మలను నేలపాలు చేశారు. ముందుగా ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో దూడ్ కొండి గ్రామంలో ఆదివాసులు రాష్ట్ర ప్రభుత్వం,ఆదానీ గ్రూప్, నవయుగ ప్రైవేటు కంపెనీలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. అభం,శుభం తెలియని అమాయక గిరిజనులను నిర్వాసితులను చేసే ప్రాజెక్టులను నిర్మించ వద్దని, బడా కంపెనీలకు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేస్తూ ఆదివాసులు అనేక పర్యాయాలు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై పాలకులు,అధికారులకు పలుసార్లు వినతి పత్రాలు సమర్పించి అభ్యర్థించారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ సంఘటనపై ఇంతవరకు స్పందించలేదు. దీంతో ఆగ్రహించిన ఆదివాసులు ప్రప్రథమంగా బడా కంపెనీలకు చెందిన ఆస్తులైన దిమ్మలను ధ్వంసం చేసి హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు ఆనుకొని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు పూనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 51 ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గుజ్జెలి,పెదకోట,చిట్టంవలస గ్రామాల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు,లోతేరు,ఇరిగాయి పంచాయతీల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పడడాం నిర్మిస్తే ఆదివాసుల జీవితాలు సర్వనాశనం అవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగువలస,దూడ్ కొండి,మొర్రిగుడ,గుజ్జెలి, పెదకోట,చిట్టంవలస,లోతేరు, ఇరగాయి తదితర గ్రామాల గిరిజనులు కట్టుబట్టలతో వీధిన పడతారని ఆయన వాపోయారు. అదేవిధంగా గిరిజన రైతుల వందలాది ఎకరాల జిరాయితీ భూములు దెబ్బతిని 1,000 కుటుంబాలు రోడ్డు పాలవుతారన్నారు. ఆదివాసులకు అపార నష్టం తెచ్చిపెట్టే హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం అవసరమా అని పొద్దు. బాలదేవ్ ప్రశ్నించారు.

## అరకులోయలో భారీ వర్షం



**అరకులోయ, ఆగస్టు10, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి 2 గంటల వరకు కుండపోత వర్షం పడింది. జోరుగా కురిసిన వానకు రహదారిపై నుంచి వర్షపునీరు ప్రవహించగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంట పొలాలు వర్షపు నీటితో నిండాయి. సుంకర మెట్ట వారపు సంతలో వర్తకులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా గంటన్నర సేపు కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాయగా,ఆ తర్వాత ఉరుములు మెరుపులతో కూడిన కుండపోత వర్షం పడింది. ఎండదాటితో అవస్థలు పడుతున్న జనాలకు ఉపశమనం లభించింది.

## మనస్థాపానికి గురై పురుగులు మందు తాగి వివాహిత మృతి

**కశింకోట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మండలంలో నిజమాదుల పాలెంలో ఇరువర్గాల గొడవపడిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన వివాహిత మొల్లి శ్యామల (25) మృతి చెందినట్లు కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. సిఐ స్వామి నాయుడు తెలిపిన కథనం ప్రకారం, అనకాపల్లి మండలం సుందరయ్య పేట పంచాయతీ అచ్చియ్యపేట గ్రామానికి చెందిన శ్యామలను కశింకోట మండలం జమాదులపాలెం గ్రామానికి చెందిన మొల్లి సూర్య అప్పారావుతో 2018 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. వీరు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. అదేవిధంగా రోజు లాగా 9 తేదీన పొలం పనులకు వెళ్లగా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో శ్యామల పాకల వద్ద మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆదే గ్రామానికి చెందిన వియ్యపు ఈశ్వరరావు,అతడు భార్య వియ్యపు రాజేశ్వరితో గొడవ పడినట్లు తెలిపారు. దీంతో మన స్తాపానికి గురైన మొల్లి శ్యామల పురుగుల మందు తాగినట్లు తెలిపారు. మృతురాలు మావయ్య తాతారావు,మృత్యాలు అన్నయ్య గొర్లి అప్పలరాజుకు విషయం తెలిపి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి శ్యామలను తరలించారు. అప్పటికే శ్యామలకు పరిస్థితి విషమించడంతో వైద్యులు విశాఖపట్నం కె జిహెచ్ కి తరలించాలని సూచించారు. అనంతరం అనకాపల్లిలో గల ఉషా ప్రైమ్ ఆస్పత్రిలో చేర్పించగా అప్పటికే శ్యామల మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. మృతురాలు అన్నయ్య గొర్లి అప్పలరాజు మేరకు ఎస్ఐ పి. మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని పట్టుపురం గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ సభ్యులు మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజిఆర్ నూతన దంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి ,బైరిసింగి దినకర్, సయ్యద్ శిలార్,మజ్జి పోలి నాయుడు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గన్నారు.

## పంచకర్ల రమేష్ బాబుని కలిసిన ఎంపీటీసీ బైలపూడి దేవుడు బాబు



**సబ్బవరం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్బవరం ఎంపిటిసి బైలపూడి దేవుడు బాబు. తన నూతన ఇంటి గృహప్రవేశానికి పంచకర్ల రమేష్ బాబుని ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రీ కనకరాజు, గండి దుర్గాప్రసాద్, పల్లి మంగరాజు, రెండో వార్డ్ మెంబర్ శేఖర్, జెట్టి ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బొత్స సత్యనారాయణని కలిసిన అన్నంరెడ్డి అదీప్ రాజ్



**సబ్బవరం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం, లివైయస్ఆర్సీపీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా (ఉత్తరాంధ్ర జోన్) నియమితులైన సందర్భంగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఈ రోజు విజయనగరం స్వగృహం లోమాజీమంత్రివర్యులు,శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా సీనియర్ నాయకులుతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా సాంబశివ



**రావికమతం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** చోడవరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మండలంలో మేడివాడ గ్రామానికి చెందిన గొర్రె సాంబశివను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు గౌరవ చైర్మన్ గా 20 మంది సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని ప్రభుత్వం నామినేట్ చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉంటూ టిడిపి కార్యకర్తలు ఇతర పార్టీలవైపు మొగ్గు చూపకుండా శక్తికి మించి కృషి చేసిన శివకు అధిష్ఠానం గుర్తించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తనకు ఉన్నతమైన నామినేటెడ్ పోస్ట్ కు సిఫారసు చేసిన కూటమి నాయకులకు, ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు శివ తెలిపారు.

## శ్రీ కూర్మనాధుడు, త్రిమూర్తులలో స్థితి కారకుడు, లోక సంరక్షకుడు

- శాసనాలతో కూడిన చిత్రాలు పదిలం

- నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** శ్రీ కూర్మనాధుడు, త్రిమూర్తులలో స్థితి కారకుడు, లోక సంరక్షకుడని, నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ అన్నారు. కుడ్యచిత్రాల పుస్తకావిష్కరణలో భాగముగా ఆయన ఆలయాన్ని సందర్శించి మాట్లాడుతూ శ్రీ మన్నారాయణుడు అనేకానేక అవతారాలు ధరించారని, వాటిల్లో విశేష ప్రాముఖ్యం కలిగినవి దశావతారాలని, ఈ దశావతారాలలో రెండవది అయిన కూర్మావతార ఆలయం, జిల్లాలో ఉండటం వలన ఈ క్షేత్రం శ్రీ కూర్మంగా ప్రసిద్ధి చెందినదన్నారు. లోకంలో స్వామి కూర్మ రూపంలో కొలువైన ఆలయం ఇదొక్కటేనని, పద్మ, కూర్మ, అగ్ని, విష్ణు పురాణాలలో ఈ క్షేత్ర ప్రస్తావన ఉందని, ఈ అవతార ఆవశ్యకతను విశదీకరించే గాధ వేదకాలం నాటిదన్నారు. దేవశిల్పివిశ్వకర్మ శ్రీ కూర్మ నాదునికి తొలి ఆలయాన్నినిర్మించారని, క్షేత్ర పాలకులుగా పంచలింగ క్షేత్రాలను ప్రతిష్టించారని గుర్తుచేశారు. అవే నేటి శ్రీ కాకుళం పట్టణం లోని శ్రీ ఉమా రుద్ర కోటేశ్వర స్వామి( పడమర), కళింగ పట్టణం లోని శ్రీ కర్పూరేశ్వర స్వామి(తూర్పున), ఇప్పిలి గ్రామములో శ్రీ సుందరేశ్వర స్వామి(దక్షిణాన), సింగుపురము లోని శ్రీ హటకేశ్వర స్వామి, శ్రీ కూర్మం లోని శ్రీ పాతాళ సిద్దేశ్వర స్వామి ఆలయాలు.అదే విధంగా ఎనిమిది దిక్కులలో సాగరునితొ కలిపి శ్వేత, నారద, చక్ర, మాధవ, కౌటిల్య, వక్ర, నారసింహ కోనేరులను ఏర్పాటు చేసారన్నారు. ప్రస్తుతం నిర్మలమైన నీటితో శ్వేత పుష్కరిణి ఆలయానికి ఎదురుగా కనువిందు చేస్తుందని, పాల కడలి నుండి శ్రీ మహాలక్ష్మి ఉద్భవించినట్లుగా, ఇక్కడ కొలువైన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు అభయ వరద ముద్రలతో పద్మాసనావస్థగా సాక్షాత్కరించారన్నారు. ఇక్కడ చెక్కిన శిల్పాలు, ఆధ్యాత్మిక భావనతో, భక్తులు తిలకిస్తారని, నాటి శాసనాలతో కూడిన చిత్రాలు పదిలం చేస్తున్నామని, భావితరాలకు భక్తిభావం, పర్యాటకుల సందర్శనార్ధం, నాటి శాసన చిత్రాలు ఎప్పటికీ కనుమరుగు కాకూడదనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో పర్యాటక సిబ్బంది, రూరల్ మండల టీడీపీ అధ్యక్ష బృందం, మండల అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, పర్యాటకులు, ఆధ్యాత్మిక సేవకులు, శ్రీకూర్మం ఆలయ కమిటీ బృందం, భక్తజనం పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**ఎస్ ఐ కె.రాము**





**టెక్కలి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ కే రాము అన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మండలంలోని స్థానిక జగతిమెట్ట సమీపంలో ఆదివారం రాత్రి అటువైపుగా వెళుతున్న వాహనాలను నిలిపివేసి వాహనదారులను తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, మద్యం పరీక్షలు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి రహదారుల పైకి రాకూడదని, వాహనాలు నడపకూడదని వాహనదారులకు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తోపాటు ఏఎస్ఐ వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.

# ఉచిత వైద్య రక్తదాన శిబిరాలు అభినందనీయం..



**నరసన్నపేట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో వీరన్నాయుడు కాలనీ లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు ప్రైవేట్ కార్పొరేట్ వైద్య సంస్థలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని, కొనియాడారు.అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు మెడల్స్ అందజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్, కింజరాపు రామారావు , సాసుపల్లి కృష్ణబాబు,పీస కృష్ణబాబు ,బెవర రాము ,బలగ ప్రహర్ష ,పూతి రమణ, పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కర రావు, వూన్న వెంకటేశ్వరరావు , డి లక్ష్మణ్ రావు లింగరాజు, జెమ్స్ హాస్పిటల్ డాక్టర్లు ,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## భూమి పూజ చేసిన మంత్రి అచ్చన్న




**సంతబొమ్మాలి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మూలపేట ,పోర్టు నిర్వాసితులకు నౌపడ ఆర్ అండ్ ఆర్ కాలనీలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా,విద్యుత్ తదితర విభాగాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 32 కోట్ల రూపాయలతో పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆదివారం సాయంత్రం భూమి పూజ చేశారు. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలతో కాలనీలో సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నౌపడ 3 రోడ్లు జంక్షన్ కు చెందిన పలువురు పోర్ట్ రోడ్డు బాధితులు తమకు ఇల్లు నిర్మాణానికి భూమిని కేటాయించాలని త్వరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండుర్కర్, టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, తాసిల్దార్ హేమ సుందర్ రావు తదితరులు ఉన్నారు.

## సింహాచలంలో ధర్మాన దంపతులకు స్వామి ఆశీర్వచనం



**సారవకోట, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, పద్మప్రియ దంపతులు ఆదివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆలయ సిబ్బంది వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీతకు సన్మానం



**మెలియాపుట్టి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత మెలియాపుట్టి మండల ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావుకు పాతపట్నం జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు. ఆదివారం పాతపట్నంలోని కల్యాణ మండపంలో ఆయనకు పాతపట్నం జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు.వారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండల ఆంధ్రజ్యోతి విలేఖరి గేదెల మాధవరావు కు మోటూరు హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఇటీవల ఎంపికైన ,ఆయనకు గుంటూరులో ఘనంగా సన్మానం చేశారు. ఈ నేపథ్యంలో పాతపట్నం జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయనకు జ్ఞాపికలు అందజేసి దుస్సాలువతో ఘనంగా పోలాకి వెంకటరమణ,పాతపట్నం ప్రెస్ యూనియన్ అధ్యక్షుడు రావాడ అశోక్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుడిమెట్ల శ్రీనివాసరావు, ఎస్. శేఖర్, కే.రవి, రౌతు రాజేష్ కుమార్,మోహన్, కోట్ని శ్రీను, లండ అప్పన్న, తమ్మిరెడ్డి జగన్మోహనరావు, సంతోష్, అనిల్,సోమేశ్వరరావు, నరేశ్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## బంధానికి ప్రతీక రాఖీ :శిక్షకులు నర్సిపురం శేఖర్



**టెక్కలి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం లో టైక్వాండో క్రీడాకారులు ఈ పండగ ను చాలా విశేషంగా ఘనంగా జరుపుకున్నారు బాలికలు అన్న తమ్ముళ్లగా భావించి తోటి క్రీడాకారులు కు తిలకం దిద్ది పూలతో అక్షంతాలు తో పూజ చేసి చేతికి రాఖి కట్టగా, బాలురు మిఠాయి తినిపించి చెల్లమ్మ మరియు అక్కలు గా భావించి చిరు కానుకలు ఇచ్చారాని శిక్షకులు నర్సిపురం శేఖర్ తెలిపారు.

## పాతపట్నం ప్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత గేదెల మాధవరావుకు సత్కారం



**పాతపట్నం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావు మోటూరు హనుమంతురావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న సందర్భంగా పాతపట్నం ప్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక షిరిడీ గిరి క్షేత్రంలో మాధవరావును ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు పోలాకి వెంకటరమణ మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను మన పత్రికల ద్వారా వివరణాత్మకంగా భావాన్ని వ్యక్త పరుస్తూ కథనాన్ని రాసి ప్రభుత్వ స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేయటం జర్నలిస్ట్ వృతి ధర్మమని అన్నారు, రాష్ట్రంలో మన జిల్లా లో మన నియోజక వర్గం మన జర్నలిస్ట్ మాధవరావు కు అవార్డ్ రావటం గర్వకారణమని అన్నారు. ఈనాడు శేఖర్ మాట్లాడుతూ ఎంత సేపు భజన వార్తల కన్నా ఎవరు రాయని మారుమూల ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తమ కథనాలు, శీర్షికల ద్వారా ప్రభుత్వాన్ని కదిలించే విధంగా వివాదాలకు తావులేకుండా వార్తలు రాసిన వారికి ప్రజల్లో గుర్తింపు పొందుతారని అలాంటి వార్తలకు ప్రాధాన్యత ఇస్తూ మాధవరావు గిరిజనుల దుర్భర జీవిత పరిస్థితులు, విద్య, వైద్యం, సమాచార సంబంధాలు రాకపోకల సమస్యలను కళ్లకు కట్టేలా వర్ణిస్తూ ఇచ్చిన కథనాలకు ఈ అవార్డు ఇచ్చినట్టు తెలిపారు. 'ఈ కష్టాలు ఇంకెప్పుడు తీరేను?.. కౌలు రైతుల కష్టాలు.. వసతి గృహాల పరిస్థితి మారేనా?.. కూరగాయలు ఇవ్వట్లే.. బిడ్డకు అభయమేదీ?.. అమలు కాని గిరిజన చట్టాలు.. హలో హలో వినిపించడం లేదు.. ఒకే ఊరు రెండు రాష్ట్రాలు.. భూములున్నా హక్కు లేదు' వంటి శీర్షికలతో పలు కోణాలలో మాధవరావు రాసిన కథనాలకు ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ పాతపట్నం ప్రెస్ క్లబ్ తరఫున నన్ను సన్మానించడం చాలా ఆనందంగా ఉందని విలేకరుల వృత్తి కత్తిమీద సాము లాంటిదని, నిజాయితీగా వాస్తవాలు వార్తలు గా రాసేటప్పుడు కొంతమందికి పడదని దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాస్తవాలను వెలుగులోకి తేవాలని అన్నారు. నేను మీలాంటి వాడినే నని సంఘటనలు జరిగిన ప్రదేశానికి వెళ్లి అక్కడ వాస్తవాలను సేకరించి వాటిని ప్రజలకు అర్థమయ్యే విధంగా మలచి కథనాలు రాయాలని, మనకు అర్థం కాకపోతే సీనియర్ జర్నలిస్టును అడిగి తెలుసుకోవాలని విషయాన్ని గ్రహించి అప్పుడు శీర్షిక ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా వార్తా కథనాలను వ్రాయాలని అప్పుడే ప్రజలు హర్షిస్తారని తద్వారా మనకు గుర్తింపు వస్తుందని అన్నారు.

## యువత మత్తు పదార్థాలను సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



**బాడంగి, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** యువత మత్తు పదార్థాలను సేవించి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణ రావు హెచ్చరించారు.ఆదివారం ఆయన ఆధ్వర్యంలో, బాడంగి ఎస్సై జె. తారకేశ్వరరావుతో కలిసి ఎరుకులపాకలు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీటీసీ పాలవలస గౌరు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐ నారాయణరావు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోక్స్ చట్టంపై అవగాహన కల్పించారు మద్యపానం చేసి వాహనాలు నడిపిన వారిపై పెద్దఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని, ఒక్కో కేసుకు రూ.10,000 జరిమానా విధిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో ప్రతి తరగతి నుండి ఐదుగురు విద్యార్థినిలను ఎంపిక చేసి "శక్తి టీమ్" ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

# 104 వాహనాల వలన వైద్య శిబిరాలకు ఇబ్బందులు తలెత్తుకూడదు

**- 104 వాహనాల డ్రైవర్లకు ఒక్క రోజు శిక్షణ**

**- జిల్లా ఫ్లీట్ మేనేజర్ గణేష్**



**చింతపల్లి, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని ప్రజలకు 104 వాహనాల ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్య శిబిరాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూసుకోవలసిన బాధ్యత పైలెట్ (డ్రైవర్ల) ల పై ఉందని,ఆ శాఖ జిల్లా ఫ్లీట్ మేనేజర్ గణేష్ అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి లో మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా లోని 104 వాహనాల పైలట్ (డ్రైవర్లు) ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆపరేషన్ ఎగ్జి క్యూటివ్ (ఓ ఈ) లతో కలసి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గతం లో 104 వాహనాలు అరవిందో హెల్త్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడు తుండేవ న్నారు. అయితే ప్రస్తుతం "భవ్య హెల్త్ సర్వీసెస్" ఆధ్వ ర్యంలో ఈ 104 వాహనాలు పనిచేస్తా యని ఆయన అన్నారు. నిర్దేశించిన గ్రామాల్లో జరు గుతున్న వైద్య శిబిరాలలో, 104 వాహనాల వలన వైద్య శిబిరాలకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్త కూడదని ఆయ న అన్నారు. ఈ మేరకు ప్రతి రోజు వాహనాలను పరిశీలిస్తూ వాహనాలు ఆగకుండా పని చేసేలా చూసుకోవడం తో పాటు మరమ్మత్తులకు గురికాకుండా చూసుకోవల సిన బాధ్యత డ్రైవర్ లపై ఉందని అన్నారు. అదే క్రమం లో 104 వాహనాలకు సంబం ధించిన రిపేర్ లు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే అధి కారుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డీ ఎం శ్యామ్,ఆపరేషన్ ఎగ్జి క్యూటి వ్(ఓ ఈ) లు. రామ సూరి, సతీష్, రవి కుమార్ తో పాటు జిల్లాలోని 104 వాహనాల సంబంధించిన డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఆగస్టు 10, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వ్యాఖ్యానించారు. ఆదివారం లక్కవరపుకోట క్యాంపు కార్యాలయంలో ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను ఆమె బాధితులకు అందించారు నియోజకవర్గం లోని మొత్తం 9 మంది కి 824513 రూపాయలు పంపిని చేసారు. పులిబంటి నరసింగరావు, దేవాడ, రూ.1,33,244/-,కోచెర్ల బుల్లిబాబు, లచ్చంపేట,రూ. 1,24,076/-, పతివాడ వెంకటరావు గారి పాప శృతి, పెదఖండేపల్లి, రూ. 1,75,930/-, సింగంపల్లి సునీత, జామి, రూ.20,800 / సేనాపతి వెంకటరమణ, కంటకాపల్లి, రూ. 21,000/-, బుసరి సూర్యనారాయణ,గుడివాడ, రూ.1,80,531/-, సేనాపతి క్రాంతి కుమార్, తుమికాపల్లి, రూ.81,548 /-, విలువర్తి రవి శంకర్, కొత్తవలస, రూ.67,384 /- మిడతాన శ్రీ రాములు,కంటికాపల్లి(కొత్తూరు), రూ. 20,000/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు,మాజీ జెడ్పిటీసీలు కోళ్ల శ్రీను, కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ నవీన్ (సీతారాం పాత్రుడు), ప్రధాన కార్యదర్శి కనకాల శివ,క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ గొంప దుర్గా ఉమేష్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఆదిబాబు, బంగారు రమేష్, బూసరి కృష్ణ,పిల్లా అప్పలరాజు, కొట్యాడ ఈశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోండకర్ల ఆవ పర్యాటక ప్రాంతంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం





**అచ్చుతాపురం, ఆగస్టు 10, మేజర్‌న్యూస్:** కొండకర్ల ఆవ పర్యాటక ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న కోనో కార్పస్ మొక్కల అనధికార నరికివేత ఘటన పర్యావరణ పరిరక్షణ దృక్పథంలో తీవ్రమైన ఆందోళనలకు కారణమైంది. ఈ సంఘటన స్థానిక పర్యావరణ ప్రేమికులు, పర్యాటకులు, సామాజిక వర్గాల మధ్య తీవ్ర చర్చలకు దారితీస్తోంది. ప్రభుత్వం పరిరక్షిస్తున్న పర్యాటక భూమిలో వున్న కోనో కార్పస్ చెట్లు ప్రైవేట్ స్థలం యజమాని అనుమతి లేకుండా నరికబడ్డాయి. యజమాని తెలిపినట్లు ఈ మొక్కలు పర్యావరణానికి హానికరమని భావించి, సంబంధిత ఎమార్వో కార్యాలయానికి సమాచారం అందించి వాటిని తొలగించారని ఆయన తెలిపాడు. అయితే, ఈ చర్య పర్యావరణ హితమైనదో లేక అనధికారికంగా చెట్లను నరికివేత జరిగినదో అన్నది గంభీరమైన విచారణకు వదిలేయాలి. కొనో కార్పస్ మొక్కలు పర్యావరణ సమతుల్యతకు కీలక భాగం. ఈ చెట్ల వల్ల పక్షులకు నివాస స్థలాలు లభిస్తాయి. అలాగే, అవి మట్టిని కూల్చకుండా నిలిపి ఉంచడంతో మట్టివేగాన్ని తగ్గించేందుకు సహాయపడతాయి. కాబట్టి, అనుమతి లేకుండా చెట్లను తొలగించడం పర్యావరణానికి తీవ్ర హానికరం. పర్యాటక ప్రాంతంలో ఇలాంటి చర్యలు పర్యాటకుల విశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తాయి. స్థానికులు, పర్యావరణ కార్యకర్తలు సంబంధిత అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేయడంతో కూడా ఇప్పటివరకు ఎటువంటి సరైన స్పందన దక్కలేదు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా పర్యావరణ హానిని తగ్గించడంలో విఫలమవుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం పర్యావరణ పరిరక్షణ చర్యలపై ప్రజల విశ్వాసాన్ని పోగొట్టే ప్రమాదాన్ని కలిగిస్తుంది. పర్యావరణ ప్రేమికులు మరియు స్థానికులు ఈ అనధికార చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యతనే గుర్తుచేస్తూ, సహకారం లేకుండా జరిగే ఇలాంటి చర్యలకు కట్టుదిట్టంగా వ్యతిరేకంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు తప్పనిసరిగా అమలు కావాలి. పర్యాటక ప్రాంతాల పర్యావరణ హిత నిర్వహణకు ప్రభుత్వం మరింత శ్రద్ధ పెట్టాలి. ప్రకృతి మనకు ఇచ్చిన గొప్ప వరం. దాన్ని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత. కొండకర్ల ఆవ పర్యాటక ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ సంఘటన పర్యావరణ పరిరక్షణ విషయంలో మనందరినీ మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం గురించి ఆలోచింపజేస్తోంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పర్యావరణం తక్కువ కాలంలోనే తీవ్ర హానిని ఎదుర్కొంటుందని ప్రజలు భయపడుతున్నారు. అందుకే ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చేయడం అత్యవసరం.